విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

ప్రశ్నించడం అందరి హక్కు...

# పెన్ సత్తా

PEN SATTA Telugu Daily



సంపుటి : 4 | సంచిక : 3 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శుక్రవారం 29 మే 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool

## సీఎం అంటే
# కామన్ మ్యాన్



- గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్
- ఎన్డీయే ఎగైన్ అండ్ ఎగైన్: చంద్రబాబు
- శాశ్వతంగా పార్టీని మోసింది, మోస్తోంది, మోయబోయేది కార్యకర్తలే
- ఈ మహానాడు సరికొత్త చరిత్ర సృష్టించిందన్న చంద్రబాబు
- "సంక్షేమం, అభివృద్ధితో పాటు సంపద సృష్టించాలి
- ఆదాయం పెంచుకోకపోతే మనం నిలబడే పరిస్థితి లేదు

మంగళగిరి

ప్రభుత్వం అనేక అసాధ్యాలను సుసాధ్యం చేసి చూపిందని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎన్డీయే సర్కార్ చేసిన పనుల్ని కేడర్ ప్రజల ఇళ్లకు వెళ్లి వివరించాలని సూచించారు. ప్రజల అవసరాలు గుర్తించి సాయం చేయాలన్నారు. అర్హులకు పథకాలు అందేలా చూడాలని వెల్లడించారు. అధికారులతో కలిసి నియోజకవర్గాల్లో పర్యటించాలని ఆదేశించారు. మంగళగిరిలో రెండో రోజు నిర్వహించిన మహానాడులో ఆయన పాల్గొని మాట్లాడారు. పబ్లిక్‌తో కనెక్ట్ చాలా ముఖ్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఏ స్థాయి వాళ్లు అయినా క్యారెక్టర్ ముఖ్యమని చిన్న మరక కూడా అంటకూడదని ఆదేశించారు. ఎవరూ వేలెత్తి చూపని విధంగా కార్యకర్తలు, నాయకులు ఉండాలని - మిగతా2లో

## 52శాతం తగ్గిన ప్రాంతీయ పార్టీల ఆదాయం

- ఇన్‌కమ్‌లో ఎబూ టాప్, టీఎంసీ సెకండ్
- 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారీగా తగ్గిన ప్రాంతీయ పార్టీల ఆదాయం
- అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 52 శాతం తగ్గుదల
- ప్రాంతీయ పార్టీల ఇన్‌కమ్‌లో తెలుగుదేశం ఫస్ట్ ప్లేస్

## జెన్‌జీ ఆశించే విధంగా
# సంస్కరణలు

ఇగోలు లేకుండా చర్చకు టీడీపీ అందరి వేదిక: లోకేశ్

సంస్కరణలపై ఇగోలు లేకుండా చర్చకు తెలుగుదేశం పార్టీ అందరి వేదిక

మీడియాతో మంత్రి నారా లోకేశ్ ఇష్టాగోష్టి



మంగళగిరి

రాజకీయాలైనా, ప్రభుత్వమైనా సంస్కరణలకు తెలుగుదేశం నాంది అని మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. 'కార్యకర్తే అధినేతతో పాటు నా తెలుగుదేశం - నా బాధ్యత నినాదాన్ని బలంగా తీసుకెళ్తామని' వెల్లడించారు. జెన్ జీ పార్టీ నుంచి ఏం అశిస్తుందో అందుకు తగ్గట్టుగా సంస్కరణలు నిరంతరం ఉంటాయని స్పష్టం చేశారు. రాజకీయాల్లో సంస్కరణలనేవి నిరంతర ప్రక్రియన్నారు. - మిగతా2లో

## ఏపీలో 457 కి.మీ. హైస్పీడ్ రోడ్ కారిడార్

- మారనున్న ఏజెన్సీ ప్రాంతాల ముఖచిత్రం
- కోల్‌కతా-చెన్నై హైవేకు ప్రత్యామ్నాయంగా ఖరగ్‌పూర్-అమరావతి మార్గం నిర్మాణం
- మోర్త్ సూచించిన 3 ఎలైన్‌మెంట్లలో 'ఏజెన్సీ' మార్గానికే రాష్ట్రం మొగ్గు
- మొత్తం 1,107 కి.మీ.లలో ఏపీలో 457 కి.మీ.



## దీనిని రాజకీయం చేయవద్దని విజ్ఞప్తి

- సీబీఎస్ఓఎస్ఎం వివాదంపై స్పందించిన ప్రధాన్
- ఎలాంటి అవకతవకలు జరిగినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానన్న ధర్మేంద్ర ప్రధాన్
- వైఫల్యాలకు తాను బాధ్యత వహిస్తానని వ్యాఖ్య
- విద్యార్థులపై ఒత్తిడి పెంచేలా ప్రకటనలు చేయొద్దని విజ్ఞప్తి





## ఎన్టీఆర్ లేకుంటే కేసీఆర్ నాయకులు అయ్యేవారా?

- విగ్రహ ఆవిష్కరణలో రేవంత్ రెడ్డి
- ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎన్టీఆర్ స్ఫూర్తితో పరిపాలన చేస్తున్నామన్న రేవంత్ రెడ్డి
- ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి భారీగా వచ్చిన అభిమానులు

## సంక్షేమ పథకాలపై
# యూనిఫైడ్ కార్డు

- ఆధార్ తరహాలో యూనిక్ ఐడెంటిటీ నంబర్
- సీఎం కీలక సూచనలు
- పౌరుల సమగ్ర సంక్షేమ పథకాలపై యూనిఫైడ్ కార్డు రూపొందించాలన్న సీఎం
- ఎంత లబ్ధి జరుగుతుందో తెలిసేలా కార్డులు ఉండాలని సూచన
- అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటా సేకరణకు ప్రత్యేక డ్రైవ్
- ఆధార్ తరహాలో నంబర్ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలన్న రేవంత్



హైదరాబాద్

పౌరుల సమగ్ర సంక్షేమ పథకాలపై యూనిఫైడ్ కార్డు రూపొందించాలని అధికారులకు సీఎం రేవంత్?రెడ్డి సూచించారు. ఎవరికి ఎంత లబ్ధి జరుగుతుందో తెలిసేలా ఈ కార్డులు ఉండాలన్నారు. అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటా సేకరణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆధార్ తరహాలో యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని రేవంత్?రెడ్డి సూచించారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వివరాలనూ సేకరించాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే కార్డులో అందుబాటులో ఉండేలా 'సమగ్ర సంక్షేమ కార్డు'ను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డు ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలన్నారు. తక్షణమే అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. సమగ్ర సంక్షేమ కార్డు ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకే చోట - మిగతా2లో




## ఢిల్లీకి సిద్ధరామయ్య, డీకే శివకుమార్

- ఆ విషయంపై అధిష్ఠానంతో చర్చలు!
- కొత్త శాసనసభాపక్ష నేత ఎంపిక, మంత్రివర్గ కూర్పుపై సిద్ధరామయ్య, డీకే శివకుమార్ అధిష్ఠానంతో చర్చ




## నీట్ రీటెస్ట్‌పై కేంద్రం కీలక నిర్ణయం

- ప్రధాని కార్యాలయం పర్యవేక్షణలో ఎగ్జామ్?!
- రీటెస్ట్ ప్రక్రియను ప్రధానమంత్రి కార్యాలయం నిశితంగా పరిశీలిస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు



## తెలంగాణలో రాబోయేది బిజెపి డబుల్ ఇంజన్ సర్కారే

- ప్రశిక్షణా తరగతుల్లో ఎన్. రాంచందర్ రావు ధీమా
- దేశవ్యాప్తంగా యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు దిశగా అడుగులు.. స్వాగతించిన ముస్లిం మహిళలు.
- ఓట్ల రాజకీయం కోసమే 'ఎస్ఐఆర్'పై కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీల దుష్ప్రచారం.
- రైతుల పక్షాన నిలబడేది బిజెపినే.. ధాన్యం చివరి గింజ కొనేవరకు పోరాటం ఆగేది లేదు.

# ఎన్టీఆర్ లేకుంటే కేసీఆర్ నాయకులు అయ్యేవారా?



హైదరాబాద్‌లోని అమీర్‌పేట మైత్రీవనం సర్కిల్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం ఎన్టీఆర్ విగ్రహాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అభిమానులు భారీగా వచ్చారు. పురుషులతో సమానంగా మహిళలకు ఓటు : భారతదేశం గర్వించదగిన గొప్ప నేత ఎన్టీఆర్ అని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. తెలుగుజాతికి స్ఫూర్తి నింపిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. దేశ చరిత్ర నుంచి స్ఫూర్తి పొందాలంటే ముగ్గురు జాతిరత్నాలను స్మరించుకోవాలని రేవంత్? అన్నారు. అంబేద్కర్, ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ భారతదేశ జాతిరత్నాలంటూ కొనియాడారు. సామాన్యుడికి ఓటు హక్కు ఇచ్చిన అంబేద్కర్‌ను స్మరించుకోవాలి, పురుషులతో సమానంగా మహిళలకు ఓటు హక్కు కల్పించారని తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పరిపాలన చేస్తున్నాం : ఇందిరాగాంధీ ఉక్కు మహిళ అని అన్నారు. ప్రపంచదేశాల ముందు దేశాన్ని తలెత్తుకునేలా ఇందిరాగాంధీ చేశారని సీఎం అన్నారు. నీతి, నిజాయతీ, ఉక్కుసంకల్పం కలిగిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. హైదరాబాద్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఎలా పెడతారని కొందరు ప్రశ్నిస్తున్నారన్న సీఎం, కులాలు, మతాలు, భాషలకు అతీతంగా గర్వించదగిన నేత ఎన్టీఆర్ అని రేవంత్?రెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ స్ఫూర్తితో పరిపాలన చేస్తున్నామని, ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ తనకు జీవితకాలం గుర్తుంటుందంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఇందిరాగాంధీ భారత్‌ను ప్రపంచ దేశాల ముందు తలెత్తుకునేలా చేశారని కొనియాడారు. భూసంస్కరణలతో పేదలకు ఎంతో లబ్ధి చేకూర్చారని, తెలుగుజాతిలో స్ఫూర్తి నింపిన నేత ఎన్టీఆర్ అని బడుగు, బలహీనవర్గాల కోసం ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారని వివరించారు.

"కాంగ్రెస్ ముఖ్యమంత్రి, పీసీసీ చీఫ్ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎలా ఆవిష్కరిస్తారని కొందరు ప్రశ్నిస్తున్నారు. కులమతాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా దేశం గర్వించదగిన నాయకుడు ఎన్టీఆర్. అందుకే ఆయన విగ్రహాన్ని హైదరాబాద్ నగర నడిబొడ్డులో ఆవిష్కరించుకున్నాం. నాకు జీవితకాలం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకం. ఈ విషయంలో ఎవరు ఎలాంటి విమర్శలు చేసినా భయపడను" – రేవంత్ రెడ్డి, సీఎం కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎవరు? : ఆనాడు ఇందిరాగాంధీ తెలంగాణ ప్రాంతం నుంచి మర్రి చెన్నారెడ్డి, పీవీ నరసింహారావు, వెంకటస్వామిలాంటి నేతలను అందించారని, ఎన్టీఆర్ తెలంగాణ ప్రాంతానికి తుమ్మల నాగేశ్వరరావు, కడియం శ్రీహరి, మండవ వెంకటేశ్వరరావు, దేవేందర్‌గౌడ్, మోత్కుపల్లి లాంటి నేతలను అందించారని సీఎం గుర్తు చేశారు. మాజీ సీఎం కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎవరు? ప్రశ్నించారు. ఎన్టీఆర్ నీడన బతికిన మీరు ఆయన్ను తక్కువ చేసి మాట్లాడటం సమంజసమా? ఎన్టీఆర్ లేకుండానే నాయకులయ్యారా? నిలదీశారు. ఎన్టీఆర్ ఆశీర్వాదంతోనే పాలితులుగా ఉన్న ఎంతో మంది పాలకులయ్యారని అన్నారు. గ్రామాల్లో పటేల్ పట్వారీ వ్యవస్థను ఎన్టీఆర్ రద్దు చేసి పేదలకు విముక్తి కల్పించారని, ఆయన పేరు పెట్టుకున్న కొందరు నకిలీలు కూడా రాజకీయాల్లో ఉన్నారని పేర్కొన్నారు.

"వ్యవసాయాన్ని పండుగ చేయటమే లక్ష్యంగా పరిపాలన చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలనే రాజీవ్‌గాంధీ నిర్ణయాన్ని ఎన్టీఆర్ అమలు చేశారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. ఇందిరమ్మ ఇళ్లలో ఉన్న నిరుపేదలకు టికెట్లు ఇచ్చి ఎమ్మెల్యేలను చేశాం. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నాం" – రేవంత్ రెడ్డి, సీఎం

ప్రాంతానికో, వర్గానికో పరిమితం చేయడం సరికాదు : టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్? మాట్లాడుతూ, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చామని, నిలబెట్టుకున్నామని తెలిపారు. మాట ఇస్తే కాంగ్రెస్ నిలబెట్టుకుందనడానికి ఇదే నిదర్శనని వెల్లడించారు. ఎన్టీఆర్‌ను ఒక ప్రాంతానికో, వర్గానికో పరిమితం చేయడం సరికాదని సూచించారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ పాలన మాదిరే రేవంత్‌రెడ్డి పరిపాలిస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని తెలిపారు. తెలుగువాడి గుండెల్లో నిలబడిన వ్యక్తి ఎన్టీఆర్? : జాతి గర్వించదగిన వ్యక్తి ఎన్టీఆర్ అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొనియాడారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనేది జూబ్లీహిల్స్ ప్రజల కోరిక అని అన్నారు. తెలుగువాడి గుండెల్లో చిరస్థాయిగా నిలబడిన వ్యక్తి ఎన్టీఆర్ అని, రేవంత్ రెడ్డి ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు.

# సీఎం అంటే కామన్ మ్యాన్

-మొదటిపేజీ తరువాయి

తేల్చిచెప్పారు. ప్రజా జీవితంలో ఉండే అందరం ఓపిగ్గా ఉండాలన్నారు. స్థానిక ఎన్నికల్లో మనమంతా కలిసి సత్తా చాటాలని చెప్పారు. ప్రతి ఎన్నికల్లో గెలవాలని సూచించారు. 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని ఆదేశాలిచ్చారు. ఎన్డీయే భాగస్వామ్య పార్టీలు, నేతలు, శ్రేణులతో సమన్వయంతో పాటు సఖ్యతతో మెలగాలని సూచించారు. 'గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్, ఎన్డీయే ఎగైన్ అండ్ ఎగైన్' అనే నినాదమే మనది కావాలని చంద్రబాబు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ ఓ ట్రెండ్ సెట్టర్ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రికార్డులు సృష్టించాలన్నా, బద్ధలు కొట్టాలన్నా, తిరిగి రాయాలన్నా అది టీడీపీకే సాధ్యమన్నారు. వర్చువల్ మహానాడు అదరగొట్టిందని ఇది సరికొత్త అనుభవమని చెప్పారు. వర్చువల్?గా 16.75 లక్షల మంది ఇందులో పాల్గొనటం చరిత్రన్నారు. ప్రపంచంలోనే హైబ్రీడ్ కాన్ఫరెన్స్ ఎలా పెట్టాలో మహానాడు చూపిందని పేర్కొన్నారు. ఇదో పెద్ద ప్రయోగమని 1875 క్లస్టర్లు, 12 దేశాల ప్రజలు ఆన్‌లైన్‌లోకి వచ్చారని తెలిపారు. కార్యకర్తే అధినేత అనేది ఇందులో అడుగడుగునా ప్రతిబింబించిందని చెప్పారు. ఈ మహానాడు తనకు ఓ నూతన స్ఫూర్తిని ఇచ్చిందని, కొండనైనా ఢీకొనే శక్తి ఇచ్చినట్లు చంద్రబాబు వివరించారు. ఆకాశమే హద్దుగా కార్యకర్తలు ఎదిగే పరిస్థితి : కష్టపడే కార్యకర్తలు తెలుగుదేశంలో ఆకాశమే హద్దుగా ఎదుగుతారనటానికి రామ్మోహన్ నాయుడు, అనిత లాంటి వారు ఉదాహరణని చంద్రబాబు పేర్కొన్నారు. రామ్మోహన్ నాయుడు బాగా చదువుకున్నారని, రాజకీయాలు కూడా బాగా చేస్తున్నారని అభినందించారు. ఆయన మూడోసారి ఎంపీ అయ్యారని, నాలుగోసారి కూడా ఎంపీ అవుతారని జోస్యం చెప్పారు. అనిత టీచర్ నుంచి హోంమంత్రి వరకు అంచెలంచెలుగా ఎదిగారని తెలిపారు. "ఆకాశమే హద్దుగా కార్యకర్తలు ఎదిగే పరిస్థితి వస్తుంది. యువ నాయకులు ఒకరికొకరు పోటీ పడుతున్నారు. మిమ్మల్ని చూసిన తర్వాత నేను కూడా పోటీ పడాల్సి వస్తుంది. ప్రతి మహానాడులో తీర్మానాలపై జోక్యం చేసుకునేవాడిని. కానీ ఈసారి ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని మాత్రమే తీర్మానం చేశాను. ప్రతి తీర్మానంపై 23 నెలల పాలనను విశ్లేషించారు. పార్టీ ఏం సాధించింది? భవిష్యత్?లో ఏం సాధిస్తుందని? చెప్పారు.

'శాశ్వతంగా పార్టీని మోసింది, మోస్తోంది, మోయబోయేది కార్యకర్తలే. నాయకులు తోక జాడిస్తే అదే చివరి రోజు. తెలుగుదేశం శ్రేణుల బీమా కోసం రూ.150 కోట్లు ఖర్చు చేశాం. 35 ఏళ్ల క్రితం ఫ్యామిలీ బిజినెస్ పెట్టించాను. నా వద్ద నుంచి ఏమీ ఆశించరు. నాపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని శాశ్వతంగా నిలబెట్టుకోవాల్సి ఉంది. విజయాలకు కారణమైన టీడీపీ కుటుంబానికి శాశ్వతంగా రుణపడి ఉన్నా. మై హెల్త్ యాప్ ద్వారా టీడీపీ కుటుంబసభ్యులను ఆదుకుంటాం. కేడర్?ను నీతి, నిజాయితీగా పైకి తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటా. ఎథికల్, ఎకనమిక్, ఎంపవర్‌మెంట్ సాధించడం నా కోరిక' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### రాష్ట్రాభివృద్ధికి ప్రధాని సహకరిస్తున్నారు

ఆనాడు హైదరాబాద్‌ను అభివృద్ధి చేశామని చంద్రబాబు గుర్తుచేశారు. విభజన తర్వాత తెలంగాణకు హైదరాబాద్ వెళ్లినా బాధపడలేదన్నారు. రెండు ప్రాంతాలకు సమన్యాయం చేయాలని ఆరోజు కోరినట్లు చెప్పారు. 2014 నుంచి 2019 వరకు రాత్రింబవళ్లు కష్టపడి పనిచేశామని తెలిపారు. పార్టీ, నాయకుడిపై నమ్మకంతో అమరావతి కోసం రైతులు భూములిచ్చారని వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ సహకరిస్తున్నట్లు పేర్కొన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థను, కేంద్ర ఆర్థిక సాయంతో ఆక్సిజన్ అందించామని గుర్తుచేశారు.

"సంక్షేమం, అభివృద్ధితో పాటు సంపద సృష్టించాలి. ఆదాయం పెంచుకోకపోతే మనం నిలబడే పరిస్థితి లేదు. పాలనా యంత్రాంగాన్ని ప్రక్షాళన చేసి పకడ్బందీగా నడిపిస్తున్నాం. సీఎం అంటే కామన్ మ్యాన్. కామన్ మ్యాన్‌కు అందుబాటులో ఉంటే పేదలకు మేలు. 23 నెలల్లోనే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. చెప్పిన దానికంటే ఎక్కువ ఉద్యోగాలు 23 నెలల్లోనే కల్పించాం. విజన్ డాక్యుమెంట్ తయారు చేశాం. 2047 నాటికి ఏపీ నంబర్‌వన్‌గా ఉండాలి. అలాగే ప్రపంచంలో తెలుగుజాతి అగ్రస్థానంలో ఉండాలి. 10 సూత్రాలతో ప్రణాళిక, విజన్ 2047 లక్ష్యంగా ముందుకెళ్తున్నాం." – చంద్రబాబు, టీడీపీ అధినేత

'ఏటా లక్ష్యాలు నిర్దేశించుకుని 2047 నాటికి జీఎస్‌డీపీ 308 లక్షలు ఉండాలి. 2047 నాటికి తలసరి ఆదాయం రూ.50 లక్షలు కావాల్సి ఉంది. ప్రతి నాలుగైదేళ్లకు తలసరి ఆదాయం రెట్టింపు కావాలి. అభివృద్ధి చేసి సంక్షేమాన్ని ఇవ్వాలనేది టీడీపీ ఆలోచన. ప్రతి ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు ఇవ్వడం తెలుగుదేశం సిద్ధాంతం. 36 రోజుల్లో ఐదో తరం ఫైటర్ జెట్ పుట్టపర్తికి తీసుకొచ్చాం. యువతకు ఉద్యోగాలు ఇవ్వడానికి నిబద్ధతతో పని చేస్తామని యువతకు హామీ ఇచ్చాం. ఏ ఆలోచన చేసినా, పాలసీ చేసినా యువత భవిష్యత్ కోసమే. డీఎస్సీ ద్వారా 16 వేల ఉద్యోగాలు కల్పిస్తే ఏడాది తర్వాత ఆరోపణలు చేస్తున్నారు. కోర్టుల్లో వేసిన కేసులను ఎదుర్కొని మెగా డీఎస్సీతో పాటు కానిస్టేబుళ్ల ఉద్యోగాలను కూడా ఇచ్చాం. తప్పు చేస్తే తాట తీస్తాను. తప్పు చేయకపోతే ఎవరూ ఏమీ చేయలేరు. తప్పుడు ప్రచారాలతో యువతలో అపోహలు సృష్టిస్తే ఊరుకునేది లేదని' చంద్రబాబు హెచ్చరించారు. "36 ప్రాజెక్టుల ప్రారంభ తేదీలు ఖరారయ్యాయి. ఇందుకోసం రూ.40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. పోలవరం నుంచి వంశధార వరకు నదుల అనుసంధానం చేస్తాం. ఈసారి 15 శాతం తక్కువ వర్షపాతం దృష్ట్యా సమర్థంగా ముందుకెళ్లాలి. అమరావతి-ఖరగ్‌పూర్ వరకు 457 కిలోమీటర్ల మేర కొత్త రోడ్లు వస్తున్నాయి. మరో రెండు నెలల్లో భోగాపురం విమానాశ్రయం ప్రారంభిస్తాం. గుంతలు లేని రోడ్లు తీర్చిదిద్ది నిర్వహించే బాధ్యత తీసుకుంటాం. కుసుమ్ పథకం కింద పొలం వద్ద రైతులు సోలార్ పంపుసెట్లు పెట్టుకోవాలి. టీడీపీ నేతల ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకొని ఆదర్శంగా నిలవాలి." టీడీపీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు : మహిళల కోసం, యువత కోసం, బీసీ వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఆ వర్గాలను ఆర్థికంగా ముందుకు తేవటమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు చెప్పారు. అలాగే దేశంలోనే మొదటిసారి అతివలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించే పార్టీగా టీడీపీ నిలిచిందని తెలిపారు. లోకేశ్? ప్రతిపాదించినట్టుగా తెలుగుదేశం పార్టీలో 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే మహిళలకు రిజర్వేషన్ కల్పించేలా కేంద్రంపై కూడా ఒత్తిడి తీసుకొస్తామని చంద్రబాబు పేర్కొన్నారు.

'వైఎస్సార్సీపీకి గంజాయి, బ్లేడ్ బ్యాచ్ వంటి అనుబంధ విభాగాలున్నాయి. ఆ పార్టీ సోషల్ మీడియా సైకోలు, పేటీఎం, కిరాయి హంతక బ్యాచ్‌లున్నాయి. హిందూ దేవాలయాలపై దాడులకు వైఎస్సార్సీపీకి మరో విభాగం ఉంది. ఆలయాలపై దాడులు చేసినా? అప్రతిష్ఠ పాలు చేసినా? ఎవరినీ వదిలిపెట్టం. గొడ్డలి పార్టీతో జాగ్రత్తగా

## ఏపీలో 457 కి.మీ. హైస్పీడ్ రోడ్ కారిడార్

సరకు రవాణా వేగంగా సాగేలా పశ్చిమ బెంగాల్‌లో ఖరగ్‌పూర్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వరకు నిర్మించతలపెట్టిన హైస్పీడ్ రోడ్ కారిడార్ మన రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల మీదుగా వెళ్లనుంది. కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ (మోర్త్) మొత్తం మూడు ఆప్షన్లను సూచించింది. అందులో ఏజెన్సీ ప్రాంతాన్ని ఎక్కువగా కవర్‌చేసేలా ఉన్న ఎలైన్‌మెంట్‌కు కూటమి ప్రభుత్వం ప్రాథమికంగా అంగీకారం తెలిపింది. ఈ 4 వరుసల కారిడార్‌కు ఆనుకొని అనేక ప్రాంతాలు అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఎన్‌హెచ్-516కి సమాంతరంగా.. మోర్త్ సూచించిన ఆప్షన్ 1: కోల్‌కతా-చెన్నై మధ్య ప్రస్తుతమున్న ఎన్‌హెచ్-16లో ఖరగ్‌పూర్ నుంచి విజయవాడ సమీపంలో అమరావతి ఔటర్ రింగ్‌రోడ్ వరకు హైవేను హైస్పీడ్ కారిడార్‌గా మార్చేలా సూచించారు. ఆప్షన్ 2: ఇందులో పశ్చిమబెంగాల్, ఒడిశాలలోని బహరగోరా, ఝార్ఖండ్, భంజనగర్, కామాఖ్యనగర్, పద్మాపూర్ మీదుగా రాష్ట్రంలోకి ప్రవేశించి పార్వతీపురం, కురుపాం, సాలూరు, పాడేరు, చింతపల్లి, గోకవరం, మక్కువ, అరకు, కన్నాపురం, కామవరపుకోట, ద్వారకా తిరుమల, జంగారెడ్డిగూడెం, దేవరపల్లి, నూజివీడు మీదుగా ఆగిరిపల్లి సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్‌లో కలుస్తుంది.ఆప్షన్ 3: ఖరగ్‌పూర్ నుంచి పశ్చిమబెంగాల్, ఝార్ఖండ్, ఒడిశా మీదుగా వచ్చి ఏపీ సరిహద్దులో కుంట మీదుగా చింతూరు, చింతలపూడి, కుకునూరు, విస్సన్నపేట మీదుగా మైలవరం సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్‌ను కలిసేలా ప్రతిపాదించారు.

ఇందులో రెండో ఆప్షన్ ఎలైన్‌మెంట్‌కు రాష్ట్రప్రభుత్వం సమ్మతి తెలిపింది. ఇది విజయనగరం-రాజమహేంద్రవరం మధ్య ఏజెన్సీ ప్రాంతాల మీదుగా విస్తరణ పనులు జరుగుతున్న 'ఎన్‌హెచ్-516ఇ'కి అనేక చోట్ల సమాంతరంగా వెళ్తుంది.

ప్రాజెక్ట్‌కు రూ.75,629 కోట్లు అవుతుందని అంచనా : రాష్ట్ర ప్రభుత్వం సమ్మతి తెలిపిన మార్గం మొత్తం 1,107 కి.మీ. (పశ్చిమబెంగాల్‌లో 65 కి.మీ., ఝార్ఖండ్- 63, ఒడిశా- 522, ఏపీలో 457 కి.మీ.). ఇందులో 1,057 కి.మీ. గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ ఉంది. అలాగే ఆంధ్రప్రేదశ్?లో అల్లూరి సీతారామరాజు జిల్లాలో 202 కి.మీ., పార్వతీపురం మన్యం జిల్లాలో 116 కి.మీ., ఏలూరు జిల్లాలో 111 కి.మీ., తూర్పుగోదావరి జిల్లాలో 28, మేరకు ఉంటుంది. ఈ కారిడార్ ప్రస్తుతమున్న కోల్‌కతా-చెన్నై హైవేకు గరిష్ఠంగా 120 కి.మీ., కనిష్ఠంగా 20 కి.మీ., దూరం నుంచి వెళ్లనుంది.

అలాగే గంటకు 100 నుంచి 120 కి.మీ. వేగంతో వాహనాలు వెళ్లేలా దీన్ని నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ప్రాజెక్ట్‌కు రూ.75,629 కోట్లు అవుతుందని అంచనా ఉంది.

## సంక్షేమ పథకాలపై యూనిఫైడ్ కార్డు

-మొదటిపేజీ తరువాయి

అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ డేటాను అన్ని కోణాల్లో ఏఐ సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందని అన్నారు. ఈ విధానం అనుసరించడం వల్ల నిజమైన అర్హులకు పథకాలు మరింత కచ్చితంగా చేరుతాయని, అదే సమయంలో అనర్హులను గుర్తించడం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి శాఖ వేర్వేరుగా కార్డులు ఇచ్చే పద్ధతికి బదులు, ఐటీ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని రేవంత్ రెడ్డి సూచించారు. టెక్నాలజీపై పట్టున్న, చురుగ్గా పనిచేసే యువ అధికారులను ఈ ప్రక్రియకు వినియోగించాలని చెప్పారు. ఈ కార్డులో ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, కార్మిక శాఖ, విద్యా శాఖ, బీమా పథకాలు, ప్రభుత్వం తీసుకొస్తున్న బీమా పథకాల వివరాలు ఉండాలని చెప్పారు. అవసరమైతే ఆధార్ నంబర్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచించాలని తెలిపారు.

ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల ఎస్?ఈఈఈపీసీ సర్వే వివరాలను కూడా ఈ కార్డ్‌కు అనుసంధానం చేయాలని చెప్పారు. లబ్ధిదారుల వివరాలతో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య, ఇతర వివరాలను సేకరించాలని ఐటీ శాఖను ఆదేశించారు. ఏఐ ఆధారిత ప్రొఫైలింగ్ జరగాలని సూచించారు. ఎక్కడైనా మరణ ధృవీకరణ పత్రం జారీ అయితే, ఆ సమాచారం చేయూత పెన్షన్ డేటాబేస్‌కు చేరాలని, వెంటనే దాని ఆధారంగా చర్యలు మొదలయ్యేలా ఉండాలని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య ప్రొఫైల్‌ను కూడా సమగ్ర సంక్షేమ కార్డుతో లింక్ చేయాలని చెప్పారు. కేరళం నుంచి గల్ఫ్‌కు వలస వెళ్లే ఉద్యోగులకు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని రేవంత్ రెడ్డి సూచించారు. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలతో పాటు, పాస్‌పోర్ట్‌లు, వీసాల జారీకి సంబంధించిన సమాచారం ఒకేచోట అందుబాటులో ఉంచితే, అనధికార ఏజెంట్ల ప్రమేయం తగ్గుతుందని తెలిపారు. పేదలకు సంక్షేమ ఫలాలు ఖచ్చితంగా చేరేలా, తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం ప్రభావాన్ని అంచనా వేసేలా సమగ్ర సంక్షేమ కార్డు ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్డులపై మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్ కె. రామకృష్ణారావు సీఎం ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టితో పాటు ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఈ విషయంపై ప్రత్యేకంగా చర్చించారు.

## తెలంగాణలో రాబోయేది

## బిజెపి డబుల్ ఇంజన్ సర్కారే:

**రంగారెడ్డి జిల్లా మే 28** మోయినాబాద్‌లో నిర్వహించిన "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ్ మహాభియాన్" రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రశిక్షణా తరగతుల్లో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుతున్న కాలంతో పాటు పార్టీ సిద్ధాంతాలు, విధానాలపై కార్యకర్తలకు పూర్తి అవగాహన కల్పించడానికే ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.మహిళల, పిల్లల హక్కుల కోసమే 'యూనిఫామ్ సివిల్ కోడ్' (జఅఅ):బిజెపి సిద్ధాంతంలో, మేనిఫెస్టోలో భాగమైన ఆర్టికల్ 370 రద్దును ఏ విధంగా సాధించామో, అదే విధంగా దేశానికి యూనిఫామ్ సివిల్ కోడ్ (జఅఅ) కూడా అంతే అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే ఉత్తరాఖండ్, గోవా, అస్సాం రాష్ట్రాలు ఈ చట్టాన్ని తీసుకొచ్చాయని.. అస్సాం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రశంసనీయమని కొనియాడారు."జఅఅ అంటే ఏదో ఒక మతానికి వ్యతిరేకం కాదు. దీనివల్ల దేశంలోని మహిళలకు, చిన్న పిల్లలకు చట్టబద్ధమైన ఆస్తి హక్కులు, అడాప్షన్ హక్కులు లభిస్తాయి. షెడ్యూల్డ్ తెగల (ఽతీతిఎజీశ్రీబ) సంస్కృతీ, సాంప్రదాయాలకు మినహాయింపు ఇస్తూ.. దేశంలోని మిగతా అందరికీ ఒకే సివిల్ చట్టం వర్తిస్తుంది. ట్రిపుల్ తలాక్ రద్దుతో ముస్లిం మహిళలకు న్యాయం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ గారిని దేశవ్యాప్తంగా మహిళలు స్వాగతిస్తున్నారని ఆయన గుర్తుచేశారు.ఓటర్ల జాబితా ప్రక్షాళన (రాఎఖీ) పై సుప్రీంకోర్టు ఇచ్చిన స్పష్టమైన తీర్పును భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తోందని రాంచందర్ రావు గారు తెలిపారు. దొంగ ఓటర్లు, చనిపోయిన వారి ఓట్లను తొలగించేందుకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా తీసుకున్న ఈ నిర్ణయంపై కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ హయాంలో 10 సార్లు ఈ ప్రక్షాళన జరిగినా మాట్లాడని వారు.. ఇప్పుడు ఓటమి భయంతోనే ఈవీఎంలపై, ఎస్ఐఆర్ (రాఎఖీ) లపై సాకులు వెతుకుతున్నారని, తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.మరోవైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీల మెంటాలిటీ ఒకటేనని, యువతను రెచ్చగొట్టి రైల్వే స్టేషన్లు, ఆఫీసులు తగలబెట్టించేటువంటి విచ్ఛిన్నకర శక్తులకు ఇరు పార్టీల నేతలు మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను, విద్యార్థులను మోసం చేస్తే.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉద్యోగాలు ఇవ్వకుండా, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థులు, యువత భవిష్యత్తుతో ఆడుకుంటోందని విమర్శించారు. రైతులకు ఇస్తామన్న రూ. 15,000 రైతు భరోసా ఇప్పటివరకు సరిగ్గా ఇవ్వలేదని, ఒకటో తేదీన జీతాలు ఇస్తామని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఉద్యోగులకు, రిటైర్డ్ సిబ్బందికి పెన్షన్లు, బెనిఫిట్స్ ఇవ్వలేని చేతగాని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలకు అనేక చోట్ల కొనుగోలు కేంద్రాల్లోని రైతుల ధాన్యం, మక్కలు, జొన్నలు తడిసి ముద్దయ్యాయని, కొనే నాథుడు లేక రైతులు కన్నీరు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "చివరి గింజ వరకు కొంటామని" చెప్పి, మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, తన చేతగానితనాన్ని కేంద్రం మీదకు నెడుతోందని విమర్శించారు. రైతుల హక్కుల కోసం బిజెపి చేపట్టిన 'రైతు గోస – బిజెపి భరోసా' యాత్ర నిర్మల్ (సారంగపూర్) తో ముగిసినా.. రైతులకు న్యాయం జరిగే వరకు బిజెపి పోరాటం ఆగదని హెచ్చరించారు. బిజెపి నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి, హౌస్ అరెస్టులతో భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ప్రధాని నరేంద్ర మోదీ గారు ఈ దేశంలో అవినీతి రహిత, ప్రజా సంక్షేమ పాలన అందిస్తూ సరికొత్త రికార్డు సృష్టించారని కొనియాడారు. ప్రపంచ ఆర్థిక సంక్షోభంలో ఉన్నా.. భారతదేశం ఆర్థికంగా దూసుకుపోతూ త్వరలోనే మూడో స్థానానికి చేరబోతుందని, మోదీ గారి దార్శనికతతో 'వికసిత్ భారత్' సాధించి ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణకు కేంద్రం గత 12 ఏళ్లలో సుమారు రూ. 13 లక్షల కోట్లు కేటాయించిందని.. ప్రతినెలా 5 కిలోల ఉచిత బియ్యం, జాతీయ రహదారులు, ములుగులో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, బీబీనగర్ ఎయిమ్స్ (ంఎఎఓా), వరంగల్-ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులు, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్ధరణ, జన్ ధన్ ఖాతాలు ఇవన్నీ మోదీ గారి వల్లే సాధ్యమయ్యాయని గుర్తుచేశారు.కార్యకర్తల శ్రమ, త్యాగాలు, ఎందరో సీనియర్ నాయకుల త్యాగాలతో నిర్మితమైన బిజెపి.. క్రమశిక్షణ గల 'క్యాడర్ బేస్' పార్టీ నుండి నేడు ప్రజల్లోకి దూసుకెళ్లి 'మాస్ బేస్' పార్టీగా అవతరిస్తోందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్ల విసిగిపోయిన యువత, మహిళలు, ఐటీ ఉద్యోగులు, విద్యావంతులు ఒక కొత్త రాజకీయ మార్పును కోరుకుంటున్నారని, ఆ నమ్మకమే బిజెపి అని తెలిపారు.రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, ఇక్కడ కూడా "డబుల్ ఇంజన్ సర్కార్" ఏర్పాటు కోసం రంగారెడ్డి జిల్లా నుంచే కార్యకర్తలంతా విభేదాలు పక్కనపెట్టి, సమన్వయంతో ఒక బృహత్తర లక్ష్యంతో కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## జెన్‌జీ ఆశించే విధంగా సంస్కరణలు

-మొదటిపేజీ తరువాయి

మంగళగిరిలో ఆయన మీడియాతో చిట్?చాట్ నిర్వహించారు. సంస్కరణలపై ఇగోలు లేకుండా కూర్చుని ఎంతైనా చర్చించేందుకు తెలుగుదేశం పార్టీ అందరి వేదికని లోకేశ్ స్పష్టం చేశారు. రెండో రోజు మహానాడులో మధ్యాహ్నం వరకూ 11.27లక్షల మంది హాజరయ్యారని పేర్కొన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తే తప్పేంటని ప్రశ్నించారు. అతివలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు టీడీపీ కట్టుబడి ఉందని తెలిపారు. అంతేకాక నియోజకవర్గాల్లో సమర్థ మహిళ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తామని వివరించారు. ఈ సంస్కరణను ఓ క్రమపద్ధతిలో చేసి చూపెడతామన్నారు. డీఎస్సీలో ఒక్క నియామకమైనా నిబంధనలకు విరుద్ధంగా ఉందనే విషయాన్ని చూపే ధైర్యం గొడ్డలి పార్టీ నేతకు ఉందా అని లోకేశ్ ప్రశ్నించారు. దీనిపై ఎన్ని కోర్టు కేసులు వేసినా న్యాయస్థానం అన్నింటికీ క్లీన్?చిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. జగన్ ట్యూబ్?లైట్ కాబట్టే నియామకాలు జరిగిన ఆరు నెలల తర్వాత డీఎస్సీపై అసత్య ప్రచారాలు చేస్తున్నాడని మండిపడ్డారు. రాజారెడ్డి రక్తచరిత్రపై జగనే ప్రస్తావన తెచ్చి ప్రజలందరికీ తెలిసేలా చేశారని లోకేశ్ ఎద్దేవా చేశారు.

# చీడిగుమ్మలలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ.





తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్ స్పీకర్ అయ్యన్న పాత్రుడు.

**నర్సీపట్నం, పెన్ సత్తా, మే 28:**నందమూరి తారకరామారావు జయంతి, మహానాడు సందర్భంగా నర్సీపట్నం నియోజకవర్గం, గొలుగొండ మండలం, చీడిగుమ్మల గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి గోవిందు, గ్రామ యువత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్ తదితరులు పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ అనంతరం స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అని, ఆయనొక వ్యక్తి కాదని, ఒక శక్తి అని కొనియాడారు. రాజకీయాల్లోకి వచ్చిన కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారం లోకి వచ్చి పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, వృద్ధులకు పెన్షన్లు, పెంకుటిళ్లు మంజూరు చేశారన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, పద్మావతి యూనివర్సిటీ స్థాపనతో పాటు, గ్రామాల్లో సైతం ప్రజలకు పాలనను చేరువ చేసేందుకు మండల వ్యవస్థ ఏర్పాటు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న ఘనత ఆయనదేనన్నారు. అద్భుత నటనతో పాటు, సినిమాల ద్వారా సామాజిక మార్పుకు కృషి చేసిన మహానుభావుడి ఆశయ సాధనకు తెలుగుదేశం పార్టీ అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు. ఇదే వేదిక పై నియోజకవర్గ, గ్రామ అభివృద్ధి పనులను స్పీకర్ వివరించారు. గత రెండేళ్లలో గొలుగొండ మండలానికి 353 పనుల కోసం రూ.44.20 కోట్లు మంజూరు చేశామన్నారు. చీడిగుమ్మల గ్రామంలో 1983లో కరెంటు ఏర్పాటు నుండి.. హౌసింగ్, మంచినీటి ట్యాంక్, రోడ్లు, శ్మశాన వాటిక, జెడ్పీ పాఠశాల తదితర సదుపాయాలు కల్పించామన్నారు. వీటితో పాటు రూ.1.93 కోట్లతో పీహెచ్‌సీ భవనం, ముస్లిం కమ్యూనిటీ హాల్ (మసీదు) కోసం రూ.20 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. అలాగే గత రెండు సంవత్సరాలలో గ్రామంలో రూ.1.50 కోట్ల వ్యయంతో 22 సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టామని స్పీకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బీచ్ రోడ్ లో ఎన్టీఆర్ 103 వ జయంతి కార్యక్రమం.





ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన భరత్, గంటా, వెలగపూడి

**విశాఖపట్నం, పెన్ సత్తా, మే 28:** ఉమ్మడి తెలుగు రాష్టాల ముఖ్యమంత్రి, తెలుగు జాతికి వెలుగు నిచ్చిన నాయకుడు నందమూరి తారక రామారావు 103 వ జయంతి సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యలయంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురువారం విశాఖ ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యే లు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, విశాఖ జిల్లా టిడిపి అధ్యక్షులు పట్టాభి రామ్, టిడిపి నాయకులు ఎన్టీఆర్ కి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ దేశ రాజకీయాలలో ఎన్టీఆర్ స్థాపించిన టిడిపి కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు ఇచ్చిన తరువాత దేశంలో మార్పు మొదలైందన్నారు. ఆ బాట లోనే సీఎం చంద్రబాబు తీసుకువచ్చిన ఎస్ హెచ్ జి గ్రూప్ లు మహిళల అభివృద్ధి లో కీలక పాత్ర పోసిస్తున్నాయన్నారు. మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు తీసుకువస్తే కొన్ని పార్టీలు అడ్డుకున్నాయన్నారు.

బిల్లు తో సంబంధం లేకుండా టీడీపీ లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కలిపిస్తూ తీర్మానం చేశారు.

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ మారుమూల గ్రామం నుంచి వచ్చి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. సినిమాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ బిరుదును పొందారు. కేద్రంలో నియంత పాలనకు వ్యతిరేకంగా ఎన్టీఆర్ 1982 లో టిడిపి పార్టీని స్థాపించారు. 100 ఏళ్ళు చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ ను కూకటివేళ్ళతో ప్రకలించి ఉమ్మడి అంద్రప్రదేశ్ లో రికార్డ్ స్థాయిలో విజయం సాధించారు.

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఎన్టీఆర్ ముందుకు వెళ్లారన్నారు. ప్రజలు కు ఇచ్చిన ప్రతి మాట ను నిలబెట్టుకున్నారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించారు.

సీఎం చంద్రబాబు సారధ్యంలో ఏపీ అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుంది. లోకేష్ కార్యకర్తలకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేశారు. హైబ్రిడ్ విధానంలో మహానాడు దిగ్విజయంగా జరుగుతుంది. టీడీపీ లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తీర్మానం చేశారు. ఎన్టీఆర్ ఆశయాలను, సిద్ధాంతలను ముందుకు తీసుకువెళ్తాము అని తెలిపారు. టీడీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు చోడే వెంకట్ పట్టాభి రామ్ మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర వేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే ఒక చరిత్ర అని, ఎన్టీఆర్ పాలన లో అనేక మార్పులను తీసుకువచ్చారు.

ఎన్టీఆర్ ఆశయాలను సిద్ధాంతాలను కొనసాగిస్తాం. ఈ కార్యక్రమంలో విశాఖ ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ, మాజీ వి.ఎం.ఆర్.డి.ఏ ఛైర్మన్ అక్రమాని విజయనిర్మల, జిల్లా నాయకులు బైరెడ్డి పోతం రెడ్డి, అనసూరి మధు, నక్క కనకరాజు, ఆళ్ల శ్రీనివాసరావు, ఎర్నాగుల జగదీష్, ఎస్ సతీష్ కుమార్, చెట్టుపల్లి గోపి, కొల్లి చిరంజీవి, ఏడుకొండలు కొల్లి, తాడి వేణుకుమారి, ఉరుకుటి పైడ్రాజు, నడిగట్ల శంకర్రావు, ఉసిరికాయల డిల్లి ఈశ్వరి, రామారావు తదితరులు పాల్గొన్నారు.


# సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.

**అమరావతి, మే 28 :** నటన లోనే కాదు పాలనలోనూ తనదైన ముద్ర అన్న ఎన్టీఆర్ వేశారని, తెలుగు జాతి ఉన్నంత వరకూ ఆయన ప్రజల్లో గుండెల్లో ఉంటారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలను నాంది పలికిన మహానీయుడు ఎన్టీఆర్ అని, బడుగు, బలహీన వర్గాలకు, మహిళలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించారని కొనియాడారు. నటసార్వభౌముడు, అన్న ఎన్టీఆర్ 103 వ జయంతి సందర్భంగా గురువారం తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయం ఆయన చిత్రపటానికి మంత్రి సవిత పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సినీ రంగంలో రారాజుగా వెలిగిన అన్న ఎన్టీఆర్ రాజకీయాల్లోనూ విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలను నాంది పలికిన మహానీయుడు అని కొనియాడారు. మహిళలకు, బడుగు, బలహీన వర్గాలకు చట్ట సభల్లో అవకాశమిచ్చి, రాజ్యాధికారంలో భాగస్వాములు చేశారన్నారు. మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించడమే కాకుండా మహిళా విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పారన్నారు. భూ దోపిడికి అడ్డుకట్ట వేస్తూ, పటేల్ – పట్వారీ వ్యవస్థను రద్దు చేశారన్నారు. కూడు, గూడు, నీడ నినాదంతో పేదల ఆత్మగౌరవం పెంచారన్నారు. ఎన్టీఆర్ చూపిన బాటలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పయనిస్తూ, టీడీపీ మరింత బలోపేతం చేశారన్నారు. మహిళలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వర్గీయ నందమూరి తారక రామారావు 103 వ జయంతి వేడుకలు.





**అనకాపల్లి, పెన్ సత్తా, మే 28:**పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ నందు ఎన్టీఆర్ జయంతి వేడుకలలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీల గోవింద సత్యనారాయణ, మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మల్ల సురేంద్ర పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ నేను కేంద్రాన్ని కోరేది ఒకటే స్వర్గీయ నందమూరి రామారావుకి భారతరత్న ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ పరిశీలకులు సర్వసిద్ధి అనంత కుమారి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జనసేన, బిజెపి కూటమి పార్టీ శ్రేణులు అందరూ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహనికి నివాళులు అర్పించిన దాడి






**అనకాపల్లి, పెన్ సత్తా, మే 28:**విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ అనకాపల్లి పట్టణంలో ఎన్టీఆర్ స్టేడియం వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి, గవరపాలెం పార్క్ సెంటర్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి, లక్ష్మీనారాయణ నగర్ లో గల పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాడి వీరభద్ర రావు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ తో తనకున్న అనుబంధం మరువలేనిదని, నీతి, నిజాయితీ, ముక్కు సూటితనం, అనుకున్నది చేయగల సామర్థ్యం కలిగిన నాయకుడని, అటువంటి నాయకుడు యుగానికి ఒకడు మాత్రమే పుడతారని అన్నారు. అంతటి మహోన్నత వ్యక్తి యొక్క పేరు మీద అనకాపల్లిలో ఎన్టీఆర్ స్టేడియం, ఎన్టీఆర్ వారధి, ఎన్టీఆర్ హాస్పిటల్, బసవతారకం కాలనీ, ఎన్టీఆర్ మంచినీటి పథకాలు వంటి వాటిని అభివృద్ధి చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. వీటి నిర్మాణంలో ఎదురైన సవాళ్లను, ఒత్తిడిలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అంటే క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన కార్యకర్తలతో కూడిన పార్టీ అని ఈ పార్టీలో కార్యకర్త అధినేత అని అన్నారు. ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ ప్రతి తెలుగు వాడి ఆత్మగౌరవ ప్రతీకగా, కూడు, గుడ్డ, నీడ అందించాలనే సత్సంకల్పంతో అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారం లోనికి తీసుకువచ్చిన గొప్ప నాయకుడని అన్నారు. కిలో రెండు రూపాయలు బియ్యం, సంపూర్ణ మద్యపాన నిషేధం, ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు వంటి సాహసోపేతమైన నిర్ణయాలతో ప్రజల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నారని అన్నారు. వీటికి ఎన్టీఆర్ ని రాముడి గాను, కృష్ణుడి గా ప్రతి తెలుగువాడు పూజించుకుంటారని అన్నారు. రాష్ట్రం లోని ఏ నియోజకవర్గం లోని లేనివిధంగా ఎన్టీఆర్ పేరు మీదగా ఇన్ని శాశ్వత అభివృద్ధి కట్టడాలు చేపట్టిన ఘనత ఒక్క అనకాపల్లికి చెందుతుందని అన్నారు. అటువంటి కట్టడాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పై ఉందని అప్పుడే ఎన్టీఆర్ పేరు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని అన్నారు. తెలుగు ఖ్యాతిని, తెలుగువాడి పౌరుషాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని వారి ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తూ పార్టీని ముందుకు తీసుకు వెళ్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కృషి అందరికీ ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకు వెళ్ళడానికి పనిచేయాలని అన్నారు.

# ఘనంగా నందమూరి తారకరామా రావు జయంతి వేడుకలు

- రామారావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కలెక్టర్





**అనకాపల్లి, పెన్ సత్తా, మే 28:** మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఘనగా నిర్వహించారు. ఎన్.టి ఆర్ జయంతిని పురస్కరించు కొని గురువారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అందించిన సేవలు మరువలేనివని, రూ.2/- కే కిలో బియ్యం పథకం ద్వారా పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో పని చేసి ప్రపంచంలో మంచి గుర్తింపు పొందిన ప్రజా నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్.టి.ఆర్ పేదల కోసం కూడు, గుడ్డ, నీడ అనేక నినాదంతో సంక్షేమ పథకాలను అమలు చేశారని, ముఖ్యంగా మహిళల హక్కులు ఏర్పాటు చేసిన మహా నేత అని పేర్కొన్నారు.

## తెలుగు వారి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఎన్టీఆర్

జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్.




**విజయనగరం, పెన్ సత్తా, మే 28:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 103 వ జయంతి సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో మే 28 న ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ తెలుగు వారి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని, తెలుగు జాతికి, తెలుగు భాషకు దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి అని, ఆయన అందించిన సేవలు వెలకట్టలేనివని ప్రశంసించారు. తెలుగు ప్రజల జీవితాలలో పెను మార్పులు తెచ్చిన ఆధునిక సంఘ సంస్కర్త, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన కారణజన్ముడు అని అన్నారు. తన 44 ఏళ్ళ సినిమా జీవితంలో చాలా జానపద, చారిత్రిక, సాంఘిక, పౌరాణిక చిత్రాలలో నటించారని, 1968 లో భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ పురస్కారం, 1978 లో ఆంధ్రా విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేటు 'కళాప్రపూర్ణ ' స్వీకరించారన్నారు. ఎన్.టి.ఆర్ క్రమశిక్షణ, పట్టుదల భావితరాలకు స్ఫూర్తిదాయక మని, ఆయన నైతికవిలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎన్టీఆర్ అసాధారణ జీవితం, దూరదృష్టితో కూడిన నాయకత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి పై గాఢ మైన ముద్రవేసిందన్నారు. తెలుగువారి ఖ్యాతిని, తెలుగు భాష గొప్ప తనాన్ని ప్రపంచానికి చాటిన మహానేతగా ఎన్టీఆర్ నిలిచారని, ఆయన సినీ రంగానికి, రాజకీయ వేదికకు, సాధారణ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఎన్టీఆర్ ని కొనియాడారు.


# ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన పల్లె సింధూర, రఘునాథ్ రెడ్డి.

- ప్రపంచానికి తెలుగుజాతి సత్తా చూపిన నాయకుడు ఎన్టీఆర్
- ఏపీలో సీఎం చంద్రబాబు నాయకత్వం లో సుపరిపాలన
- భవిష్యత్తులో పుట్టపర్తి నియోజవర్గ అభివృద్ధిలో గేమ్ చెంజర్ గా మారడం ఖాయం.
- పరిశ్రమలు ఏర్పాటు తో పుట్టపర్తి నియోజకవర్గంలో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి సాధ్యం
- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.
- పుట్టపర్తిలో అంగరంగ వైభవంగా రెండవ రోజు కొనసాగిన డిజిటల్ మహానాడు




**పుట్టపర్తి, పెన్ సత్తా, మే 28:** పుట్టపర్తి నియోజకవర్గంలో రెండవ రోజు 11 క్లస్టర్లలో ఏర్పాటు చేసిన డిజిటల్ మహానాడు అంగరంగ వైభవంగా ఘనంగా సాగింది. ఎన్టీఆర్ 13 వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు కొత్త చెరువులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. మహనీయుడు జయంతి సందర్భంగా తెదేపా శ్రేణులతో కలసి నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్టీఆర్ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు టీడీపీ శ్రేణులు ఆధ్వర్యంలో పలువురికి స్వీట్లు, కేకులు, బ్రెడ్లు, పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి మార్గదర్శకులుగా నిలిచిన మహోన్నత మైన వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. టిడిపి ఒక ప్రాంతీయ పార్టీ ఏర్పాటు చేస్తే నేడు జాతీయ స్థాయిలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగుతూ సుపరిపాలన అమలు చేస్తున్న సీఎం చంద్రబాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం లో పేదలకు రెట్టింపు పింఛన్లు పంపిణీ, చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు తల్లి ఖాతాలో, రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాలో రూ.20వేలు, మహిళలకు ,దివ్యాంగులకు ఆర్టిసి బస్సుల్లో ఉచితం ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తోందని తెలిపారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తోందని తెలిపారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కే దక్కుతుందని అన్నారు. పుట్టపర్తి నియోజవర్గం లో 193 చెరువులను, 2 రిజర్వాయర్లను కృష్ణా జలాలతో నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. నియోజవర్గంలో అనేక భారీ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని అందుకు పుట్టపర్తి లో లక్ష కోట్లతో యుద్ధ విమానాల తయారీ సంస్థ ఏర్పాటు కావడం ఎంతో గర్వకారణం అన్నారు. అదే విధంగా ఆమడ గూరు లో రూ. 51,400 కోట్లతో సుమారు 33వేల ఎకరాల్లో రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు కానుందని తెలిపారు. దీంతో నియోజవర్గంలో సుమారు 20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో పుట్టపర్తి నియోజకవర్గం పరిశ్రమల హబ్ గా ఐటి హబ్ గా మారడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం వ్యాప్తంగా 11 క్లస్టర్లలో ఏర్పాటు చేసిన డిజిటల్ మహానాడు పండుగకు వేలాదిమంది టిడిపి శ్రేణులు టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.
పసుపుమయ మైన పుట్టపర్తి నియోజవర్గ రెండవ రోజు డిజిటల్ మహానాడు. పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలో మొత్తం 11 క్లస్టర్లలో రెండో రోజు డిజిటల్ మహానాడు అత్యంత వైభవంగా అట్టహాసంగా కొనసాగింది. డిజిటల్ మహానాడుకు ఆయా క్లస్టర్ పరిధిలో తెదేపాశ్రేణులు పసుపు రంగు దుస్తులు ధరించి సభ్యత్వం కార్డులు ధరించి డిజిటల్ మహానాడు కు భారీగా తరలివచ్చారు. జై తెలుగుదేశం చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు నాయకత్వం వర్ధిల్లాలి, స్వర్గీయ ఎన్టీఆర్ అమర్ హై అంటూ నినాదాలు చేశారు.

# ఘనంగా దుర్గమాంబ పండుగ





**పరవాడ, పెన్ సత్తా, మే 28:** గ్రామంలో పయిల వారి కుటుంబ ఇలవేల్పు, గ్రామ ప్రజల ఆరాధ్య దేవత, భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి దుర్గమాంబ అమ్మవారి పండుగ సందర్భంగా వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి పయిల శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయం ఆవరణలో నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమాన్ని పయిల శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పరవాడ గ్రామ ప్రజల ఇలవేల్పుగా వెలసిన దుర్గమాంబ అమ్మవారి చల్లని చూపులు గ్రామంతో పాటు పరిసర ప్రాంత ప్రజల పై ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామ ప్రాంతం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు, గ్రామ పెద్దలు పయిల పోతు నాయుడు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, పయిల అప్పల నాయుడు (సాయి), పయిల హరీష్, పయిల పైడం నాయుడు, వర్రీ హరి, సిరిపురపు అయ్యబాబు, గ్రామ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పినరయ్ విజయన్ పై ఈడి దాడులను వ్యతిరేకిస్తూ సిపిఎం నిరసన




**పరవాడ, పెన్ సత్తా, మే 28:** కేరళం మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకులు, సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు పినరయ్ విజయన్ పై ఈడి దాడులను వ్యతిరేకిస్తూ పరవాడ సినిమా హాల్ జంక్షన్ లో సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ రాస్తారోకోను ఉద్దేశించి సిపిఎం జిల్లా నాయకుడు, దేశపాత్రునిపాలెం మాజీ ఉపసర్పంచ్ వివి రమణ మాట్లాడుతూ కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ నివాసంలో ఇడి జరిపిన దాడులు స్పష్టమైన రాజకీయ కక్ష సాధింపు చర్య అన్నారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను బరితెగించి దుర్వినియోగం చేయడానికి మరో ఉదాహరణ అని విమర్శించారు. ఇలాంటి చర్యలు సిపిఎం ను భయపెట్టడం, రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడం, సమాఖ్య సూత్రాలను బలహీనపరచడం లక్ష్యంగా పెట్టుకుని చేసినవే అని ఖండించారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు, బిజెపికి వ్యతిరేక అభిప్రాయం గల రాజకీయ పార్టీల పై ఇడి వంటి సంస్థలను పదే పదే ఆయుధాలుగా వాడటం ప్రజాస్వామ్యానికి, సమాఖ్యవాదానికి తీవ్రమైన ముప్పును కలిగిస్తుందని విమర్శించారు. ప్రతిపక్షం గొంతు నొక్కడానికి, భయపెట్టడానికి జరుగుతున్న ఈ నిరంకుశ ప్రయత్నాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య, లౌకిక, సమాఖ్య శక్తులన్నీ ఏకం కావాలని రమణ పిలుపునిచ్చారు. ఇటువంటి దాడుల ద్వారాకమ్యూనిస్టులను అణచివేయాలని చూస్తే మరింత ఉద్యమాలు ఉవేత్తున లేస్తాయని దీనికి కేరళలో ప్రజా స్పందనే నిదర్శనం అన్నారు. బిజెపి తన పార్టీలో కలుపుకుంటే అక్రమార్కులు కూడా సక్రమార్కులు అవుతున్నారని, అదే ప్రతిపక్షాలు ఉంటే నిజాయితీపరులను కూడా ఈడీ, సిబిఐ పేర్లతో బెదిరింపులకు పాల్పడి లొంగదీసుకుంటుందని, ఇలాంటి పనికిమాలిన చర్యలను కమ్యూనిస్టులు తిప్పుకొడతారని హెచ్చరించారు. ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు అయిన వెంటనే డీజిల్, పెట్రోల్ ధరలు పెంచి ప్రజల పై భారాలు మోపడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆంధ్ర రాష్ట్రంలో కూటమి నాయకులు అనేక అక్రమాలకు పాల్పడుతూ ప్రజలను దోచుకుంటున్నారని మండి పడ్డారు. ఉన్న సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కొత్తవి అమలు చేయకుండా రెండేళ్లు కాలయాపన చేయడానికి ఈ ప్రభుత్వానికి సిగ్గుండాలి అన్నారు. ఇప్పటి కైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలుఅమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గనిశెట్టి సత్యనారాయణ, వెంకి నాయుడు, సత్తిబాబు, గురునాధరావు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితంగా జీవించాలి





- ప్రతి ఒక్కరూ పది మొక్కలు నాటి పెంచాలి.
- యువతలో పర్యావరణం పట్ల అవగాహన కల్పించాలి.
- మహా వృక్షాలు మనమే కాపాడు కోవాలి.
- నీరజ్ కుమార్, లెఫ్ట్ నెంట్ కల్నల్, ఎన్ సి సి 13వ బెటాలియన్.

**అరకు, పెన్ సత్తా, మే 28:**పర్యావరణ హితంగా జీవించాలి అని ఎన్ సి సి 13 వ బెటాలియన్ లెఫ్ట్ నెంట్ కల్నల్ నీరజ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లా అరుకులోయ లో అల్లూరి సీతారామరాజు విద్యా సంస్థలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం నేతృత్వంలో ఎన్ సి సి విద్యార్థులకు పర్యావరణ పరి రక్షణ ఆవశ్యకత గురించి వివరించిన తరువాత ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పది మొక్కలు నాటి పెంచాలి అని కోరారు. యువతలో పర్యావరణం పట్ల అవగాహన కల్పించాలి అని కోరారు. విద్యార్థులు, తద్వారా వారి కుటుంబాలకు అవగాహన కల్పించడం అవసరం అన్నారు. మహా వృక్షాలు మనమే కాపాడు కోవాలని, అతి పెద్ద వృక్షాలు అంటే అదొక జీవావరణ వ్యవస్థ అని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని వివరించారు. అటవీశాఖ సబ్ డిఎఫ్ఒ కడలి శ్రీ వాణీ మాట్లాడుతూ అడవులు పుడమి తల్లి ఊపిరితిత్తులు అని అన్నారు. వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మానవాళి దే అని అన్నారు.జీవవైవిధ్య పరిరక్షణ బాధ్యత మానవాళి దే అన్నారు. ఏ జీవి అంతరించినా దాని దుష్ప్రభావం మానవాళి మీదే పడుతుంది అని హెచ్చరించారు. ప్రకృతి వనరులను మనమే కాపాడుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎన్ సి సి ప్రతినిధి రాజేంద్రన్, సీనియర్ అసిస్టెంట్ గోవింద రావు, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, సామాజిక వనాలు చోదకుడు పి. రామరెడ్డి తదితరులు మాట్లాడారు.

## అశ్వాపురంలో ఘనంగా బక్రీద్ పండగ వేడుకలు....

పెద్ద సంఖ్యలో పాల్గొన్న ముస్లిం సోదరులు.





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, మే 28**అశ్వాపురం మండల కేంద్రంలోని మంచికంటినగర్ నందు అశ్వాపురం జామా మసీద్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈద్గా ప్రాంగణంలో ఈదుల్ అదా (బక్రీద్ ) నమాజులు మండలంలోని ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మత గురువు జమాల్ మాట్లాడుతూ, త్యాగానికి ప్రతిరూపమైన ఈ బక్రీద్ పండగ పర్వదినాన దానధర్మాలు, కుర్బానీ చేయడంతో పాటు మనోవాంఛ, స్వార్థం, అసూయ,రాగద్వేషాలు విడిచిపెట్టి పరమత సహనాన్ని పాటించి, అందరితో సోదర భావంతో, జాలి, దయా, కరుణ అలవాట్లతో మెలగాలని సూచించారు. అదేవిధంగా బక్రీద్ పండగ సారాంశమును వివరిస్తూ ఇబ్రహీం తన కుమారుడు ఇస్మాయిల్ ప్రాణ త్యాగానికి సిద్ధమైన తరుణంలో తన త్యాగానికి మెచ్చుకొని అల్లాహ్ ఆదేశాలు అనుసారం ఒక వంటేను బలిదానం చేయమని చెబుతారు. ఈ విధంగా త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండగను పురస్కరించుకొని యావత్ ముస్లిం సోదరులందరూ బక్రీద్ పండగ పర్వదిన రోజు వంటే, ఆవు,ఎద్దు, గొర్రె, మేక వంటి జంతువులను బలిదానం చేసి అందులో మూడు భాగాలుగా విభజించి ఒక భాగం పేద ప్రజలకు, రెండో భాగం బంధువులకు, మూడో భాగంతమ కుటుంబీకులకు పంచుతారు. ఈ పర్వదినాన సమస్త మానవాళికి శాంతిని ప్రసాదించాలని ఆ అల్లాను ప్రార్థించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో... జామా మసీద్ కమిటీ సభ్యులు, ముస్లిం మత గురువులు , మత పెద్దలు, మండలంలోని ముస్లిం సోదరులందరూ పాల్గొన్నారు.

## ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలి,

చేగుంట మండల్ మైనారిటీ, నాయకుల డిమాండ్



**చేగుంట పెన్ సత్తా, మే 28:**బక్రీద్ సందర్భంగా, చేగుంట పట్టణ కేంద్రంలోని గురువారం నాడు ఈద్గాలో బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులు శాంతియుత వాతావరణంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

దేశంలో ఆవుల పేరుతో జరుగుతున్న, దాడుల నేపథ్యంలో బక్రీద్ సందర్భంగా ఎవరూ ఆవులను బలి ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. జాతీయ పక్షి నెమలి మాదిరిగానే ఆవును కూడా జాతీయ జంతువుగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మస్జిద్ ఈమమ్ అన్వార్ ఉల్ హాక్, నాయబ్ సదర్ రహేమొద్దీన్, వార్డ్ సభ్యులు మొహమ్మద్ ఆరిఫ్, మొహమ్మద్ ముజామిల్,తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం.




- మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి.
- తెలంగాణ రైతాంగం ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- చివరి గింజ వరకు కొనుగోలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, మే 28:**తడిసిన ధాన్యాన్ని కూడా తప్పకుండా కొనుగోలు చేస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన తడిసిన ధాన్యాన్ని సత్వరమే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తున్నామని తెలిపారు. అకాల వర్షాలకు తడిసిన 9,214 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు వెల్లడించారు.

అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పడిన పరిస్థితులపై సమీక్షించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్గ సహచరులు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్లు, పోలీసు అధికారులు, రవాణా శాఖ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగానికి నష్టం కలిగించే ఎటువంటి చర్యలను ప్రభుత్వం ఉపేక్షించబోదన్నారు. ఇది రైతు పక్షపాత ప్రభుత్వం అని, చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి పునరుద్ఘాటించారు.

స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రబీ సీజన్‌లో రికార్డు స్థాయిలో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టిందన్నారు. ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు 66.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం చేరగా, అందులో 57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు ఇప్పటివరకు రూ.10,097 కోట్లు చెల్లించామని, దీని ద్వారా 8.15 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. కొనుగోళ్లలో తెలంగాణ రాష్ట్రం సరికొత్త రికార్డు సృష్టించిందని పేర్కొన్నారు.

కొనుగోలు చేసిన 57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 44.67 లక్షల మెట్రిక్ టన్నులు సాధారణ రకాల ధాన్యం కాగా, 12.33 లక్షల మెట్రిక్ టన్నులు సన్న రకాల ధాన్యమని వివరించారు.

ఇసుక సరఫరాకు వినియోగించే లారీలను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు మళ్లించి, సత్వరమే ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేసేందుకు వినియోగిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రికార్డు స్థాయిలో కొనుగోళ్లు నిర్వహిస్తుంటే, ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసం కొనుగోళ్ల ప్రక్రియపై అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మంత్రి మండిపడ్డారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రైతాంగానికి ఎక్కడా ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్కు ఐ డి ఓ సి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ అదనప కలెక్టర్ వేణుగోపాల్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు.

## అర్హులైన వ్యవసాయ కూలీలందరికీ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలి..




**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి..**

**ఉత్సాహంగా జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ మహాసభ..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, మే 28:**రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆత్మీయ భరోసా పథకాన్ని అర్హులైన వ్యవసాయ కార్మికులందరికీ అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ మహాసభ మడకం పద్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం పట్టణం శివారు కాలనీల నుండి వందలాదిమంది పేదలు చుట్టుపక్క గ్రామాల్లో వ్యవసాయ పనులకు వెళ్లి ఉపాధి పొందుతున్నారని అన్నారు. భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో వందలాది మందికి ఉపాధికార్డులు ఉన్నప్పటికీ ప్రభుత్వం పనులు చూపించడం లేదని అన్నారు. అర్హులైన వారందరికీ ఉపాధి పనులు చూపించాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ పనులు చేసే వ్యవసాయ కార్మికులకు ఆత్మీయ భరోసా పథకం కింద ప్రభుత్వ హామీ మేరకు సంవత్సరానికి ?12,000/-లు ఇవ్వాలని డిమాండ్ చేశారు..

వి.బి. జి. రామ్ జి ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలి...

కార్మికులు కర్షకులు ఐక్యతతో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి..

సిఐటియు జిల్లా నాయకులు ఎం.బి.నర్సారెడ్డి..

వి.బి. జి. రామ్ జి ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలని,సిఐటియు జిల్లా నాయకులు ఎం బి నర్సారెడ్డి డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ మహాసభలో సౌహార్ద సందేశం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మార్పులు చేసి వి.బి. జి. రామ్ జి ఉపాధి చట్టాన్ని తేవటం పేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగమేనని అన్నారు. కేంద్రంలోని బిజెపి అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీని 15 మంది సభ్యులతో ఎన్నుకోవడం జరిగింది. పట్టణ అధ్యక్ష కార్యదర్శులుగా గడ్డం స్వామి బియ్యని సౌభాగ్యం ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా, మడకం పద్మ, గుండె రమాదేవి, సహాయ కార్యదర్శులుగా కాకా రాధ, బాయమ్మ లు తో పాటు కమిటీ సభ్యులుగా సీతా మహాలక్ష్మి, గోలి జయ సోడి రాజమ్మ కోడె వరలక్ష్మి బాయమ్మ నాగమ్మ సావిత్రి లు ఎన్నికయ్యారు. ఈ మహాసభలో ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి, వార్డు మెంబర్ ఇరప అనసూయ,ఐద్వా సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి,గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి కుంజ శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి రవీందర్, సిఐటియు నాయకులు చాట్ల శ్రీనివాస్ రాఘవయ్య రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ వేడుకలు, ఘనంగా మండల కేంద్రంలో



**చేగుంట: పెన్ సత్తా, మే 28** చేగుంట మండల కేంద్రంలోనీ చందాయిపేట మక్కరాజ్ పేట్, అనంతసాగర్, గ్రామాలలో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఉదయాన్నే మసీద్ వద్ద అందరూ కలుసుకొని ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు ఆలాయి బలాయ్ తీసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు,

అనంతరం మస్జిద్ ఈమమ్ అన్వేర్ ఉల్ హాక్ మాట్లాడుతూ.బక్రీద్ పర్వదినం సందర్భంగా ఈద్గా దగ్గర బక్రీద్ వేడుకలు ఘనంగా జరుపుకున్నట్టు తెలిపారు. భక్తి త్యాగం విశ్వాసానికి ప్రతీకగా బక్రీద్ పండుగను జరుపుకోవడం జరుగుతుందని వారు అన్నారు.ప్రతి సంవత్సరం రంజాన్ పండగ ముగిసిన తర్వాత బక్రీద్ పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు.ఆ అల్లా దీవెనెలతో చేగుంట మండల ప్రజలందరూ సంతోషంగా ఉండాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో మస్జిద్ ఈమమ్ అన్వార్ ఉల్ హాక్, మస్జిద్ కమిటీ ఉపాధ్యక్షులు రహీమోద్దీన్, వార్డ్ సభ్యులు అరిఫ్,టీంక సెట్, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## అపరభగీరధుడు ,అభివృద్ధి ప్రదాత మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి









**గరిడేపల్లి పెన్ సత్తా, మే 28** మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో మట్టి రోడ్లన్నీ బీటి రోడ్లుగా మారినాయి అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపుర అంజన్ రెడ్డి అన్నారు గరిడేపల్లి మండలం పరిధిలో ఉన్న గానుగబండ గ్రామానికి నలువైపులా గానుగబండ నుంచి హనుమంతుల గూడెం గానుగబండ నుంచి కలమలచెరువు మరియు గానుగబండ నుంచి పర్రెడ్డిగూడెం వరకు ఉన్న మట్టి రోడ్లన్నీ బిటి రోడ్లుగా మంజూరు చేయించి త్వరితగతిన తారు రోడ్లను వేయించినందుకు గానుగ బండ గ్రామ ప్రజల తరపున గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చిత్రపటానికి గానుగబండ -కొండాయిగూడెం గ్రామాల కాంగ్రెస్ నాయకులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు కార్యక్రమాలకు సహకరించిన మాజీఎంపీపీ పైడిమారి రంగనాథ్ మరియుమండల కాంగ్రెస్ నాయకులకు కొండాయిగూడెం గ్రామ సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి గానుగ బండ మాజీ ఎంపిటిసి పాకాల పరమేష్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగేంద్రబాబు ధన్యవాదాలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బచ్చలకూరి కృష్ణ ప్రసాద్ , బ్లాక్ కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి వార్డు మెంబర్లు వరలక్ష్మి సతీష్ ,,కురు శ్రీను మరియు గ్రామ పెద్దలు ,,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ సవరమ్మ అవ్వ దేవర సందర్భంగా కోలాట జంటను ఘనంగా సన్మానించారు...



**జోగులంబ గద్వాల జిల్లా పెన్ సత్తా, మే 28**జోగులంబ గద్వాల నియోజకవర్గ ధరూర్ గ్రామం ధరూర్ మండలం లో శ్రీశ్రీశ్రీ సవరమ్మ అవ్వ దేవర సందర్భంగా గోకుల కృష్ణ జంట కోలాట బృందం ధరూర్ గ్రామ చిన్నారులచే అగ్ని జ్వాలలతో అద్భుతమైన కోలాట ప్రదర్శన అమ్మవారి వేషధారణలో భక్తులను అబ్బుర పరచడం జరిగింది కన్నుల పండుగ మారిన ధరూర్ గ్రామం కోలాటం మాస్టర్ దేవ బండ

బి పరమేష్ గారిని శాలువాలతో సన్మానించడం జరిగింది అలాగే మేనేజ్మెంట్ ముట్టేసావు జమ్మన్న అలాగే జాంపల్లి మాజీ జెడ్పిటిసి పద్మా రెడ్డి.

టి వెంకటేష్ రెడ్డి. గ్రామ సర్పంచ్ డి ఆర్ విజయ్ కుమార్. ఉప సర్పంచ్. అలాగే పటేల్ శ్రీనివాసులు. రంగస్వామి. కురువ కృష్ణ వారి . రాజు.ఆధ్వర్యంలో కోలాట కార్యక్రమం విజయవంతం అవ్వడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరుపుకోవాలని గ్రామస్తులు కోరారు

# నీట్ రీటెస్ట్‌పై కేంద్రం కీలక నిర్ణయం

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 21 నిర్వహించే రీటెస్ట్?లో మరోసారి ఎలాంటి లోపాలు తలెత్తకుండా కేంద్రం పటిష్ఠ చర్యలు తీసుకుంటోంది. ఈసారి రీటెస్ట్ ప్రక్రియను ప్రధానమంత్రి కార్యాలయం నిశితంగా పరిశీలిస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. పేపర్ తయారీ నుంచి ఫలితాల వరకు నిశితంగా పరిశీలించనుంది. దిల్లీలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. జాతీయ మీడియా వివరాల ప్రకారం దిల్లీలోని తన నివాసంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీట్ రీటెస్ట్‌లో ఎలాంటి అవకతవకలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సుమారు 40 నిమిషాల పాటు జరిగిన సమావేశంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ఎన్టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్, పీఎంఓ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పేపర్ తయారు చేయడం, ప్రింటింగ్, ట్రాన్స్‌పోర్టేషన్, పరీక్షా కేంద్రాలకు చేర్చడం వంటి ప్రతి ప్రక్రియను ప్రధాన మంత్రి కార్యాలయం (ూమీ) పర్యవేక్షించనుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. నీట్? రీ టెస్ట్?కు సంబంధించిన పరిణామాలను ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ పరీక్షకు సంబంధించి ప్రతి అప్‌డేట్‌ను మోదీ తెలుసుకుంటున్నారని వివరించాయి. మే 3న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్వహించిన నీట్-యూజీ 2026 పరీక్షను పేపర్ లీక్ అయ్యిందన్న కారణంతో మే 12న రద్దు చేశారు. అనంతరం జూన్? 21న రీ-టెస్ట్ పెడతామని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్? వెల్లడించారు. వచ్చే ఏడాది నుంచి నీట్ పరీక్ష ఆన్?లైన్?లో నిర్వహిస్తామని తెలిపారు. కాగా, మే 3న దేశంలోని 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో మొత్తం 5,400కు పైగా కేంద్రాల్లో నీట్ యూజీ పరీక్ష జరిగింది. 22 లక్షల మందికి పైగా అభ్యర్థులు ఈ ఎగ్జామ్ రాశారు. అయితే ప్రశ్నాపత్రం లీక్ కారణంగా ఎగ్జామ్ రద్దవ్వడంతో వారు మరోసారి జూన్ 21న పరీక్షను రాయనున్నారు. మరోవైపు నీట్ యూజీ పేపర్ లీక్‌పై రాజకీయ పార్టీలు తీవ్రంగా మండిపడుతున్నాయి. పరీక్షల నిర్వహణలో కేంద్ర సర్కార్ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. వరుసగా జరుగుతున్న నీట్? పేపర్ లీక్‌లకు ప్రభుత్వ ఉదాసీనతే కారణమని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్? తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వంలో పేపర్ లీక్ మాఫియా వర్ధిల్లుతోందని ఆరోపించారు. కానీ బాధ్యత వహించాల్సినవారు మాత్రం కూర్చొని వేడుక చూస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాల నుంచి వస్తున్న విమర్శల నేపథ్యంలో అప్రమత్తమైన కేంద్రం, నీట్? రీ టెస్ట్?పై దృష్టి సారించింది. ఇదిలా ఉండగా, నీట్ యూజీ అభ్యర్థుల పరీక్ష ఫీజు రీఫండ్ ప్రక్రియకు సంబంధించిన బ్యాంక్ ఖాతా వివరాల సమర్పణ గడువును నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూా) పొడిగించింది. మే 3న జరిగిన నీట్ యూజీ పరీక్షకు సంబంధించిన అంతరాయాల నేపథ్యంలో ఈ ఫీజు రీఫండ్ ప్రక్రియ నడుస్తోంది. వాస్తవానికి మే 27తో ముగియాల్సిన ఈ గడువును 2026 జూన్ 22 వరకు పొడిగిస్తూ ఎన్‌టీఏ ప్రకటించింది. అభ్యర్థులు నీట్ 2026 రిజిస్ట్రేషన్ పోర్టల్ ద్వారా తమ బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించి, నేరుగా తమ ఖాతాల్లోకి ఫీజు రీఫండ్ పొందవచ్చు.




# 52శాతం తగ్గిన ప్రాంతీయ పార్టీల ఆదాయం

2024-25 ఆర్థిక సంవత్సరంలో 36 ప్రాంతీయ పార్టీల మొత్తం ఆదాయం గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 51.57 శాతం తగ్గింది. అంతేకాకుండా ఇందులోని 21 పార్టీలు తాము ప్రకటించిన ఆదాయం కంటే ఎక్కువ ఖర్చు చేశాయి. ఈ మేరకు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ూణ=) మే 27న నివేదికను విడుదల చేసింది. ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 67 గుర్తింపు పొందిన ప్రాంతీయ పార్టీల్లోని 36 పార్టీల వార్షిక ఆడిట్ ఖాతాలను ఏడీఆర్ విశ్లేషించింది. 2025 అక్టోబర్ 31 గడువు తేదీ ముగిసిన తర్వాత 207 రోజులు గడిచినా కూడా, మిగిలిన 31 పార్టీలు తమ ఆడిట్ నివేదికలను ఈసీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచలేదని ఈ నివేదిక పేర్కొంది.

**ఏడీఆర్ రిపోర్టు ప్రకారం**

2024-25 ఆర్థిక సంవత్సరంలో 36 ప్రాంతీయ పార్టీల మొత్తం ఆదాయం రూ. 1,192.94 కోట్లుగా నమోదైంది. ఇది 2023-24 ఆర్థిక సంవత్సరం ఆదాయంతో (రూ.రూ. 2,463.17 కోట్లు) పోలిస్తే రూ. 1,270.23 కోట్లు తక్కువ. పర్సంటెజీలో చూస్తే 51.57 శాతం తగ్గింది. అయితే, ఈ పార్టీలు ప్రకటించిన మొత్తం ఖర్చు రూ. 1,433.07 కోట్లకు చేరింది. ఇది వాటి మొత్తం ఆదాయం కంటే రూ. 240.12 కోట్లు లేదా సుమారు 20 శాతం అధికం కావడం గమనార్హం. మొత్తం ఆదాయంలో దాదాపు 69 శాతం వాటా, మొత్తం వ్యయంలో 77 శాతానికి పైగా వాటా కేవలం మొదటి ఐదు పార్టీలదే.

**అధిక ఆదాయం పొందిన ప్రాంతీయ పార్టీ ఏదంటే?**

2024-25 ఆర్థిక సంవత్సరంలో అధిక ఆదాయం పొందిన ప్రాంతీయ పార్టీగా తెలుగుదేశం నిలిచింది. ఈ పార్టీ రూ. 228.31 కోట్లు ఆదాయాన్ని పొందింది. ప్రాంతీయ పార్టీల పొందిన మొత్తం ఆదాయంలో ఇది 19.14 శాతం. టీడీపీ తర్వాతి స్థానాల్లో టీఎంసీ రూ. 219.35 కోట్లు, వైసీపీ రూ. 140.39 కోట్ల ఇన్‌కమ్‌ను పొందాయి. ఖర్చుల పరంగా చూస్తే వైసీపీ అత్యధికంగా రూ. 340.20 కోట్లు ఖర్చు చేసింది. ఆ తర్వాతి స్థానాల్లో బీజేడీ రూ. 288.44 కోట్లు, టీఎంసీ రూ. 227.59 కోట్లు ఖర్చు చేశాయి. మొత్తం 36 పార్టీల్లో 21 పార్టీలు 2024-25 ఆర్థిక సంవత్సరంలో తాము ఆర్జించిన ఆదాయం కంటే ఎక్కువ మొత్తాన్ని ఖర్చు చేశాయని ఏడీఆర్ నివేదిక వెల్లడించింది.

**ఏడీఆర్ రిపోర్టు ప్రకారం**

వైసీపీ, టీఎంసీ, బీఆర్ఎస్, బీజేడీ, జేడీయూ, ఎస్పీ సహా పలు పార్టీలు తమ ఆదాయాన్ని మించి ఖర్చు చేశాయి. అదే సమయంలో 15 ప్రాంతీయ పార్టీలు తమ ఆదాయంలో కొంత భాగాన్ని ఖర్చు చేయకుండా ఆదా చేశాయి. అత్యధికంగా డబ్బులు ఆదా చేసిన పార్టీగా టీడీపీ నిలిచింది. ఆ పార్టీ రూ. 166.98 కోట్లను ఖర్చు చేయకుండా పొదుపు చేసింది. ఆ తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర నవనిర్మాణ సేన రూ. 36.27 కోట్లు, అన్నాడీఎంకే రూ. 35.86 కోట్లతో నిలిచాయి.




**డొనేషన్స్ ప్రధాన ఆదాయ వనరు**

ప్రాంతీయ పార్టీలకు నిధుల సమీకరణలో స్వచ్ఛంద విరాళాలే ప్రధాన వనరుగా నిలిచాయి. అన్ని పార్టీలకు కలిపి విరాళాలు, చందాల ద్వారా రూ. 702.36 కోట్లు సమకూరాయి. అత్యధిక విరాళాలను పొందిన ప్రాంతీయ పార్టీగా టీఎంసీ (రూ. 184.08 కోట్లు) నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో వైసీపీ (రూ. 140.05 కోట్లు), టీడీపీ (రూ. 85.20 కోట్లు) నిలిచాయి. 15 ప్రాంతీయ పార్టీలు తమ మొత్తం వ్యయంలో 55 శాతానికి పైగా ఎన్నికల ప్రచారం కోసమే ఖర్చు చేశాయి. ఎలక్షన్ క్యాంపెయిన్ కోసం అత్యధికంగా వైసీపీ రూ. 299.92 కోట్లు ఖర్చు చేసింది. ఆ తర్వాతి బీజేడీ (రూ. 270.66 కోట్లు), బీఆర్ఎస్ (రూ.147.99 కోట్ల) నిలిచాయి.

**విజేతల్లో 40 శాతం మందికి 50 శాతం కంటే తక్కువ ఓట్లు**

మరోవైపు, బంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల గురించి కూడా ఏడీఆర్ నివేదిక విడుదల చేసింది. బంగాల్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థుల్లో సుమారు 40 శాతం మంది తమ నియోజకవర్గాల్లో పోలైన మొత్తం ఓట్లలో 50 శాతం కంటే తక్కువ ఓట్లను సాధించారని పేర్కొంది. 2026లో జరిగిన బంగాల్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం 93.7 శాతంగా నమోదైందని, ఇది 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన 82.3 శాతం కంటే అధికమని తెలిపింది. మొత్తం 175 మంది అభ్యర్థులు (60 శాతం) తమ నియోజకవర్గాల్లో పోలైన ఓట్లలో 50 శాతం కంటే ఎక్కువ ఓట్లను సాధించి గెలుపొందారని వెల్లడించింది. 118 మంది అభ్యర్థులు (40 శాతం) సగం కంటే తక్కువ ఓట్లతోనే విజయం సాధించారని స్పష్టం చేసింది. నేర చరిత్ర ఉన్న 191 మంది విజేతల్లో 121 (63 శాతం) మంది 50 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఓట్ల వాటాతో విజయం సాధించారు. వీరిలో 107 మంది అభ్యర్థులు ఎటువంటి నేర చరిత్ర లేని (క్లీన్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న) సమీప ప్రత్యర్థులపై గెలుపొందారు. దీనికి భిన్నంగా, ఎటువంటి నేర చరిత్ర లేని 102 మంది విజేతల్లో 51 మంది నేర చరిత్ర ఉన్న అభ్యర్థులపై గెలుపొందారు. అదేవిధంగా కోటీశ్వరులైన 179 మంది విజేతల్లో 62 మంది కోటీశ్వరులు కాని సమీప ప్రత్యర్థులపై జయకేతనం ఎగురవేశారు. ఐదు స్థానాల్లో విజేత మెజారిటీ 1,000 ఓట్ల కంటే తక్కువేనని ఏడీఆర్ తన నివేదికలో పేర్కొంది.

## దిల్లీకి సిద్ధరామయ్య, డీకే శివకుమార్

కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కొద్దిసేపటికే సిద్ధరామయ్య దిల్లీ వెళ్లారు. తదుపరి ప్రభుత్వ ఏర్పాటుపై అధిష్ఠానంతో చర్చించేందుకే ఆయన హస్తిన వెళ్లినట్లు అధికార వర్గాలు తెలిపాయి. తదుపరి ముఖ్యమంత్రిగా భావిస్తున్న డీకే శివకుమార్ కూడా దిల్లీకి పయనమయ్యారు. కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం కొత్త శాసనసభాపక్ష నేత ఎంపిక, మంత్రివర్గ కూర్పుపై సిద్ధరామయ్య, డీకే శివకుమార్ అధిష్ఠానంతో చర్చించనున్నారు. ప్రస్తుతం శివకుమార్ నిర్వహిస్తున్న కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి మరొకరిని ఎంపిక చేయడంపైనా చర్చించే అవకాశముంది. రాజ్యసభకు, జాతీయ రాజకీయాల్లోకి వెళ్లబోనని చెబుతున్న సిద్ధరామయ్య, తదుపరి కర్ణాటక ప్రభుత్వంలో ఎలాంటి పాత్ర పోషించనున్నారనేది కూడా ఆసక్తికరంగా మారింది.

**వాతావరణ ప్రభావం- విమానం జయపురకు మళ్లింపు**

సిద్ధరామయ్య ప్రత్యేక విమానంలో దిల్లీకి బయల్దేరారు. అయితే దిల్లీలో ప్రతికూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సిద్ధరామయ్య ప్రయాణిస్తున్న విమానాన్ని జయపురకు మళ్లించారు. అదే విమానంలో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్, ూ×జజ ప్రధాన కార్యదర్శి రణదీప్ సింగ్ సూర్జేవాలా, మంత్రులు కె.జె. జార్జ్, బైరతి సురేష్, న్యాయ సలహాదారు పొన్నన్న, శాసన మండలి సభ్యులు డాక్టర్ యతీంద్ర, ూ×జజ కార్యదర్శి అభిషేక్ దత్ ఉన్నారు. దిల్లీ చేరుకున్న అనంతరం సిద్ధరామయ్య కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గేలను కలవనున్నారు. శుక్రవారం దిల్లీలోనే బస చేయనున్న సిద్ధరామయ్య, పార్టీ అగ్రనాయకత్వంతో జరిగే సమావేశంలో మంత్రివర్గ ఏర్పాటు, మంత్రి పదవుల కేటాయింపుపై చర్చించనున్నట్లు సమాచారం.

**మద్దతుదారుల ఆందోళన**

ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా నిర్ణయానికి వ్యతిరేకంగా ఆయన మద్దతుదారులు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. శివమొగ్గలోని శివప్పనాయక సర్కిల్ వద్ద ఆయన మద్దతుదారులు ధర్నాకు దిగారు. కురుబ సామాజికవర్గానికి చెందిన నేతల ఆధ్వర్యంలో ఈ నిరసన చేపట్టారు. రెండు పొట్టేళ్లను కూడా ఘటనాస్థలానికి తీసుకువచ్చారు. సిద్ధరామయ్య నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ రోడ్డుపై టైర్లను తగులబెట్టారు. ఆయనకు మద్దతుగా, హైకమాండ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కర్ణాటక ముఖ్యమంత్రిగా కొనసాగాలని డిమాండ్ చేశారు. యాద్గిర్‌లో సిద్ధరామయ్య వీరాభిమాని రాజ్‌కుమార్ అనే వ్యక్తి సుభాష్‌చంద్ర సర్కిల్ వద్ద మౌనప్రదర్శన చేపట్టారు. ఆయన రాజీనామా నిర్ణయంపై ఆవేదన వ్యక్తం చేశారు.

## దీనిని రాజకీయం చేయవద్దని విజ్ఞప్తి

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) ఆన్-స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) విధానం వివాదాస్పదంగా మారింది. ఈ విధానం కారణంగా తమకు తక్కు వ మార్కులు వచ్చాయని, సమాధాన పత్రాలు కూడా తారుమారయ్యాయని కొందరు విద్యార్థులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ, తమ డిజిటల్ మూల్యాంకన ప్రక్రియ సురక్షితమైనది, పటిష్ఠమైనదని అన్నారు. అలాగే ఇందులో ఎలాంటి అవకతవకలు జరిగినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యార్థులు, తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.

**'దీనిని రాజకీయం చేయవద్దు'**

దిల్లీలో సీబీఎస్ఈ అధికారులతో సమావేశమైన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, "ఎక్కడైనా పొరపాట్లు జరిగి ఉంటే వాటిని వెంటనే సరిచేస్తాం. విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. ఈ వైఫల్యాలకు తాను బాధ్యత వహిస్తున్నట్లు కూడా పేర్కొన్నారు. ఈ విషయంలో విద్యార్థులు, ప్రతిపక్ష నాయకులు లేవనెత్తిన ఆందోళనల గురించి ప్రస్తావిస్తూ, దీనిని రాజకీయం చేయవద్దని ధర్మేంద్ర అందరికీ విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు అదనపు మానసిక ఒత్తిడికి గురికాకుండా చూడటానికే ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. సీబీఎస్ఈ మూల్యాంకన ప్రక్రియపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణల గురించి మాట్లాడుతూ, "ఏదైనా అసౌకర్యం కలిగితే ప్రభుత్వం తరపున నేనే బాధ్యత తీసుకుంటాను, ఇది రాజకీయాలు చేసే సమయం కాదని అందరినీ కోరుతున్నాను" అని ప్రధాన్ అన్నారు.

**డిజిటల్? రూపంలో 98 లక్షల సమాధాన పత్రాలు**

ఆన్‌స్క్రీన్ మార్కింగ్ విధానం గురించి వివరించిన ధర్మేంద్ర ప్రధాన్, ఈసారి మొత్తం 98 లక్షల సమాధాన పత్రాల కాపీలను డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంచామని తెలిపారు. ఒక్కో సమాధాన పత్రంలో సగటున 40 పేజీలు ఉండటంతో మొత్తం 40 కోట్ల పేజీలను స్కాన్ చేసినట్లు చెప్పారు. "ఓఎస్ఎం విధానం అనేది ఒక ముందడుగు. ఇప్పటికే అనేక అంతర్జాతీయ సంస్థలు దీనిని అమలు చేస్తున్నాయి. విద్యార్థులకు పారదర్శకత కల్పించేందుకు ఈ వ్యవస్థను తీసుకొచ్చా" అని వివరించారు. డిజిటల్ ఇండియా, శాస్త్రీయ పురోగతికి సంబంధించిన ప్రతి అంశాన్ని కొందరు రాజకీయ కారణాలతో వ్యతిరేకిస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి ధర్మేంద్ర ప్రధాన్ విమర్శించారు. "రాజకీయాలు తర్వాత చేయొచ్చు. ప్రస్తుతం విద్యార్థులపై మానసిక ఒత్తిడి పెరగకుండా చూడటం ముఖ్యం. మార్కులు, వెరిఫికేషన్, రీ వ్యాల్యుయేషన్‌లతో ఇప్పటికే ఆందోళనలో ఉన్న విద్యార్థులపై మరింత ఒత్తిడి పెంచేలా ప్రకటనలు చేయొద్దు" అని అన్ని వర్గాలకు సూచించారు.

**'ఎలాంటి సాంకేతిక లోపాలు గుర్తించలేదు'**

ఓఎస్ఎం విధానంపై వస్తున్న విమర్శల నేపథ్యంలో సీబీఎస్ఈ కూడా స్పందించింది. ఈ మూల్యాంకన పోర్టల్‌లో ఎలాంటి సాంకేతిక లోపాలు గుర్తించలేదని స్పష్టం చేసింది. ఇది పూర్తిగా సురక్షితమైన ఫ్లాట్?ఫామ్? అని పేర్కొంది. సమాధాన పత్రాల స్కానింగ్, ప్రాసెసింగ్, అప్‌లోడింగ్ ప్రక్రియలు పటిష్ఠమైన డిజిటల్ వ్యవస్థ ద్వారా నిర్వహిస్తున్నామని వెల్లడించింది. మే 13న సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాలను విడుదల చేసింది. ఈసారి ఉత్తీర్ణత శాతం గతేడాదితో పోలిస్తే 3 శాతం తగ్గింది. ఇదే సమయంలో కొత్తగా అమలు చేసిన ఆన్‌స్క్రీన్ మార్కింగ్ విధానం కారణంగానే తక్కువ మార్కులు వచ్చాయని కొందరు విద్యార్థులు ఆరోపించారు.

**తారుమారైన సమాధాన పత్రాలు**

దీంతో విద్యార్థులకు సమాధాన పత్రాల స్కానింగ్ కాపీలు అందుబాటులో ఉంచిన బోర్డు వాటిని పరిశీలించి అవసరమైతే పునర్? మూల్యాంకనం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించింది. అయితే ఈ ప్రక్రియలో భాగంగా కొందరు విద్యార్థులు తమ సమాధాన పత్రాలు తారుమారయ్యాయని ఆరోపించారు. దిల్లీకి చెందిన వేదాంత్ అనే విద్యార్థి భౌతికశాస్త్రానికి సంబంధించిన సమాధాన పత్రం తనది కాదని ఫిర్యాదు చేశారు. అలాగే సంజన అనే విద్యార్థిని కూడా తన రసాయనశాస్త్ర సమాధాన పత్రం వేరొకరిదిగా అప్‌లోడ్ అయిందని పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులపై స్పందించిన సీబీఎస్ఈ సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది.

# తృణమూల్ ఇక చరిత్రేనా...

**కోల్ కత్తా :** పశ్చిమ బెంగాల్‌ను 15 ఏళ్లు ఏకచత్రాధిపత్యంగా పాలించారు మమతా బెనర్జీ. అక్కడి కమ్యూనిస్టు పాలకుల రికార్డును చెరిపేయాలని ప్రయత్నించారు. కానీ అమె అనుసరించిన విధానాలు, భారత వ్యతిరేక ధోరణి, వసలవాదుల అనుకూల వైఖరి, ఇటీవల జరిగిన ఎన్నికల్లో మమతతోపాటు, తృణమూల్ కాంగ్రెస్‌ను బెంగాలీలు చిత్తుగా ఓడించారు. అధికారం కోల్పోవడంతో పార్టీలో ఇప్పుడు లుకలుకలు మొదలయ్యాయి. అధినేత్రి అదేశాలను కూడా గెలిచిన ఎమ్మెల్యేలు లెక్క చేయడం లేదు. దీంతో మమతా బెనర్జీ నాయకత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. ఎన్నికలు ముగిసిన వెంటనే పార్టీలో ఉత్పన్నమైన అసంతృప్తి, నాయకుల వలసలు, సంస్థాగత బలహీనతలు మమతా ప్రభుత్వానికి పెద్ద సవాల్‌గా మారాయి. ఇటీవలి ఎన్నికల తర్వాత టీఎంసీ ఆహ్వానించిన ధర్నా కార్యక్రమం పార్టీ బలహీనతను బహిర్గతం చేసింది. మొత్తం ఎమ్మెల్యేలలో కేవలం 40 శాతం మంది మాత్రమే పాల్గొనడం ద్వారా పార్టీలోని వ్యతిరేకత స్పష్టమైంది. తర్వాతి ఎమ్మెల్యేల సమావేశాల్లో హాజరు ఇంకా తగ్గి, 25వ తేదీ నాటికి 40 మందికిపైగా గైర్హాజరు అయ్యారు. హాజరైన ఎమ్మెల్యేలు పార్టీ నిర్వహణను తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా అభిషేక్ బెనర్జీ నాయకత్వ సామర్థ్యంపై ప్రశ్నలు లేవనెత్తారు. ఫాల్తా నియోజకవర్గం (అభిషేక్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని) అభ్యర్థి జహంగీర్ ఖాన్ విషయంలో తీసుకున్న నిర్ణయం కూడా తీవ్ర అసంతృప్తికి దారితీసింది. ఇది పార్టీలో కుటుంబ ప్రాధాన్యతలపై ఉన్న వ్యతిరేకతను ప్రతిబింబిస్తుంది.పార్టీ సంక్షోభం అసెంబ్లీ స్థాయిలో మాత్రమే కాకుండా స్థానిక సంస్థల వరకు వ్యాపించింది. ఎన్నికలు ముగిసిన వెంటనే ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీని వీడగా, మున్సిపల్ కౌన్సిలర్లు కూడా బయటకు వస్తున్నారు. ఈ వలసలు టీఎంసీ గ్రాస్‌రూట్ స్థాయి బలాన్ని బలహీనపరుస్తున్నాయి. ఆసక్తికరంగా, బీజేపీ ఈ రకమైన టీఎంసీ నాయకులను చేర్చుకోవడానికి ఇష్టపడడం లేదని సంకేతాలు వస్తున్నాయి. దీని వల్ల బయటకు వచ్చిన నాయకులు రాజకీయంగా ఒంటరిగా మారే?ప్రమాదం ఉంది.టీఎంసీ ప్రధాన కార్యాలయం అద్దె భవనంలో ఉండటం, యజమాని ఖాళీ చేయమని నోటీసు ఇవ్వడం పార్టీ స్థితిని సంకేతిస్తోంది. సమావేశాలు నిర్వహించడానికి కూడా తగిన మౌలిక సదుపాయాలు లేని పరిస్థితి ఏర్పడింది. ఇక్కడే మరో కీలక పరిణామం: భారాసాత్ ఎంపీ భారాసాత్ జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేయడం. ఇలాంటి రాజీనామాలు పార్టీలోని ఉన్నత స్థాయి అసంతృప్తిని తెలియజేస్తాయి. మమత ఈ సవాళ్లను ఎదుర్కోవడంలో నిస్సహాయతకు గురవుతున్నారని అంచనా వేస్తున్నారు.బెంగాల్‌లో కమ్యూనిస్టు శక్తులు ఇప్పటికీ కొంత పట్టు కలిగి ఉన్నాయి. అయితే రాబోయే ఎన్నికల నాటికి రాజకీయ సమీకరణాలు ఎలా మారతాయో చెప్పడం కష్టం. టీఎంసీలోని ప్రస్తుత సంక్షోభం కొనసాగితే, మమతా నాయకత్వం ఐదేళ్లు కూడా మనుగడ సాగించడం కష్టమే అనిపిస్తోంది. మమతా బెనర్జీ రాజకీయ ప్రయాణం ఎప్పుడూ సవాళ్లతో నిండి ఉంది. కానీ ఈసారి సవాళ్లు పార్టీ లోపలి నుంచి వస్తున్నాయి. అంతర్గత ఐక్యతను పునరుద్ధరించకపోతే, దశాబ్దాల పాలన తర్వాత తృణమూల్ కాంగ్రెస్ వేగంగా క్షీణించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## సంపాదకీయం

# సలహాలు చాలవు!

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి మధ్య ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఏడు విజ్ఞప్తులు చేశారు. స్వదేశీ ఉత్పత్తుల కొనుగోలు, ఇంధన పొదుపు, అనవసర విదేశీ ప్రయాణాల నియంత్రణ, దేశీయ పర్యాటక ప్రాధాన్యత, స్వదేశీ ఆవిష్కరణల ప్రోత్సాహం, వీలైనచోట ఇంటినుంచి పని (వర్క్ ఫ్రమ్ హోం), మితవ్యయం, ఆత్మనిర్భరత వంటివి వీటి సారాంశం. ఈ పిలుపులపై రాజకీయ పక్షాలు, ఆర్థికవేత్తలు, వ్యాపార వర్గాలు, సామాన్య ప్రజలనుంచి మిశ్రమ స్పందన వ్యక్తమైంది. చీలికలు ఏర్పడిన ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దేశ సహజ సామర్థ్యాన్ని, తట్టుకునే శక్తిని పెంచేందుకు దేశీయ వినియోగాన్ని ప్రోత్సహించడం, బాహ్య ఆధారపడటాన్ని తగ్గించడం అవసరమని కొందరు సమర్థిస్తుండగా; ఇవి ఆరోగ్యకరమైన, పర్యావరణ హితమైన జీవనశైలులకు దోహదం చేస్తాయని సామాజిక రంగంలోని కొందరు భావిస్తున్నారు. ఇందులో నిజం లేకపోలేదు. భారత్ సహా ప్రతి దేశం మరింత అనిశ్చిత ప్రపంచ వాతావరణానికి సన్నద్ధం కావాల్సిందే. అయితే, ఈ విజ్ఞప్తులను నిశితంగా పరిశీలిస్తే -అవి ప్రధానంగా పౌరుల ప్రవర్తనను మార్చడంపైనే దృష్టి సారిస్తూ, ప్రభుత్వాలను, వ్యవస్థలను సమానమైన బాధ్యతనుంచి దాదాపుగా దూరంగా ఉంచుతున్నాయన్నది గమనార్హం. తద్వారా నిర్మాణాత్మక సంక్షోభాలను నిర్వహించే భారం రాజ్యంనుంచి సూక్ష్మంగా వ్యక్తుల భుజాలపైకి జారుతోంది.

ఆధునిక ప్రజాస్వామ్య పాలన ఒక అంతర్లీన సామాజిక ఒప్పందంపై ఆధారపడి ఉంటుంది. పౌరులు పన్నులు చెల్లిస్తారు. చట్టాలను పాటిస్తారు. ప్రజాస్వామ్యంలో పాల్గొంటారు. ఆర్థిక వ్యవస్థకు తోడ్పడతారు. ప్రతిగా ప్రజారోగ్యం, సామాజిక భద్రత, మౌలిక సదుపాయాలు, విద్య, ఆర్థిక స్థిరత్వం, వ్యూహాత్మక సన్నద్ధతవంటివి ప్రభుత్వాల కర్తవ్యం. ప్రజలకు సలహాలివ్వడానికే కాదు, సంక్షోభాలను తట్టుకునేంత పటిష్ఠమైన వ్యవస్థలను నిర్మించడానికే ప్రభుత్వాలు. కానీ ఎన్నికల హామీలు సైతం పాక్షికంగా అమలై, మళ్లీ తదుపరి ఎన్నికలకు కొత్త ప్యాకింగ్‌లో తిరిగి వచ్చే పరిస్థితిలో -ఈ ఒప్పందం తరచూ నెరవేరడం లేదు. నిర్మాణాత్మక ఆర్థిక లేదా భౌగోళిక రాజకీయ అఘాతాలను ఎదుర్కొన్నప్పుడు, తదనుగుణమైన వ్యవస్థాగత సంస్కరణలు చేపట్టకుండానే, “త్యాగం చేయండి, తట్టుకోండి” అని ఎన్నికైన ప్రభుత్వాలు పౌరులను కోరడం పెరిగితే, సామాజిక ఒప్పందం బలహీనపడటం మొదలవుతుంది. ఈ ధోరణి భారత్‌కే పరిమితం కాదు. ద్రవ్యోల్బణం, వాతావరణ ఒత్తిడి, ఇంధన అభద్రత, ఆర్థిక మందగమనంవంటి సవాళ్లను ఎదుర్కొంటున్న ప్రపంచ ప్రభుత్వాలన్నీ వినియోగం తగ్గించమని, విద్యుత్ పొదుపు చేయమని, మితవ్యయం పాటించమని పౌరులను కోరుతున్నాయి. వ్యక్తిగత ప్రవర్తన ముఖ్యమే; కానీ ఇలాంటి పిలుపులు తరచూ వ్యవస్థాగత ఫలితాలను రూపొందించడంలో రాజ్యాలకు, కార్పొరేట్లకు ఉన్న చాలా పెద్ద బాధ్యతను కప్పిపుచ్చుతాయి. ప్రతీకాత్మక ఐక్యత సంఘీభావాన్ని కలిగించవచ్చు గానీ, వ్యవస్థాగత సన్నద్ధతకు అది ప్రత్యామ్నాయం కాజాలదు. ఆహార భద్రత, వాతావరణ మార్పు, ఆర్థిక వ్యవస్థలు, సాంకేతిక పర్యావరణాలు -అన్నీ జాతీయ సరిహద్దులను దాటి విస్తరించిన ఈ అత్యంత పరస్పర అనుసంధానిత ప్రపంచంలో, కేవలం “ప్రవర్తనా జాతీయవాదం” ద్వారా ఏ దేశమూ తనను తాను రక్షించుకోలేదు. సంక్లిష్టమైన నిర్మాణాత్మక సవాళ్లను పౌరుల నైతిక బాధ్యతలుగా సరళీకరించడంలోనే అసలు ప్రమాదం ఉంది. దేశభక్తి ఎంత భావోద్వేగపూరితమైనా, దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికను, వ్యవస్థాగత సామర్థ్యాన్ని, విధాన సమగ్రతను భర్తీ చేయలేదు. ఇక్కడ ఒక అసౌకర్యకరమైన అసమతుల్యత ఉంది: పౌరులు పొదుపు చేయాలని, సర్దుకుపోవాలని, ఆత్మనిర్భరులవ్వాలని పదేపదే సలహా ఇవ్వబడుతుంది; మరి పారదర్శకత, నియంత్రణ స్థిరత్వం, ప్రజా పెట్టుబడి, వ్యవస్థాగత సంస్కరణలపట్ల ప్రభుత్వాలు ఎందుకు సమానమైన ప్రతిజ్ఞలు చేయడం లేదు? అందుకే, సంక్షోభ సమయంలో పౌరులు ప్రభుత్వం కోసం ఏం చేయాలన్న ప్రశ్నకంటే -ప్రపంచ అస్థిరత సమయంలో ప్రభుత్వాలు పౌరుల కోసం ఏం చేయాలన్నదే మరింత మౌలికమైన ప్రజాస్వామిక ప్రశ్న. ఈ ఏడు విజ్ఞప్తులను పౌర-కేంద్రిత దృక్కోణం నుంచి తిరిగి రాస్తే ప్రాధాన్యతలు పూర్తిగా మారిపోతాయి. మొదటిది, సామాజిక భద్రతా వ్యవస్థల్లో ప్రభుత్వాలు మరింత గంభీరంగా పెట్టుబడి పెట్టాలి. కోవిడ్ మహమ్మారి నిరూపించినట్లు, తట్టుకునే సమాజాలు క్రమశిక్షణ గల పౌరులతో మాత్రమే కాక, బలమైన ప్రజా వ్యవస్థలతో నిర్మితమవుతాయి. రెండోది, లక్షలాది మంది ఆర్థిక అభద్రతలో, నిరుద్యోగంలో, తగిన రక్షణలేని అసంఘటిత-గిగ్ కార్మిక వ్యవస్థల్లో చిక్కుకుని ఉన్నప్పుడు, “వినియోగ దేశభక్తి”పైనే అతిగా ఆధారపడకుండా పెరుగుతున్న ఆర్థిక అసమానతలను ప్రభుత్వాలు ఎదుర్కోవాలి. మూడోది, ప్రయోగశాలలు, వర్సిటీలు, తయారీ పర్యావరణాలు, శాస్త్రీయ దృక్పథం, ఆవిష్కరణ సామర్థ్యంలో దశాబ్దాల పెట్టుబడి ద్వారానే నిజమైన ఆత్మనిర్భరత సాధ్యం. ఐవీ లీగ్ క్యాంపస్‌లను దేశంలో నెలకొల్పడం సరిపోదు, భారతీయ సంస్థలే ప్రపంచ స్థాయి జ్ఞాన కేంద్రాలుగా ఎదగాలి. నాలుగోది, సంక్షోభ సమయంలో నమ్మకమే వ్యూహాత్మక జాతీయ సంపద కనుక, ప్రభుత్వాలు పారదర్శకతను, ప్రజావిశ్వాసాన్ని పెంచాలి. ఆరోది, వ్యాపారవేత్తలు, కార్మికులు, పరిశోధకులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం స్థిరమైన, న్యాయమైన విధాన వాతావరణాన్ని ప్రభుత్వాలు కల్పించాలి. ఏడోది, విమర్శను “దేశద్రోహం”గా ముద్ర వేయడం కాకుండా, బహిరంగ చర్చ, వ్యవస్థాగత విమర్శ, మేధో వైవిధ్యం, ప్రజాస్వామిక సరిదిద్దుబాటు ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలి.

ప్రభుత్వాలు కేవలం ప్రవర్తనా సలహాలిస్తూ, నిర్మాణాత్మక బలహీనతల పర్యవసానాలను పౌరులే భరించాల్సి వస్తే, ప్రజాస్వామ్యాలు సుస్థిరంగా మనజాలవు. “ప్రవర్తనా రాజకీయాల” అతిపెద్ద ప్రమాదం ఏమిటంటే -అది వ్యవస్థాగత వైఫల్యాన్ని సాధారణమైనదిగా చేసేస్తుంది. వ్యక్తిగత బాధ్యత -నిర్మాణాత్మకమైన సమస్యలకు పరిష్కారం కాకూడదు. ప్రధాన ఆర్థిక, భౌగోళిక, రాజకీయ శక్తిగా ఎదగాలన్న భారత ఆకాంక్షను సాకారం చేసుకోవాలంటే -ప్రభుత్వాలే ఎక్కువ బాధ్యత స్వీకరించే నవీకృత సామాజిక ఒప్పందం అవసరం. సంక్షోభ సమయంలో నాయకత్వానికి అసలైన పరీక్ష -పౌరులు ఎంత త్యాగం చేస్తారన్నది కాదు; పౌరులను రక్షించేందుకు అవసరమైన జవాబుదారీతనాన్ని, విధాన గాంభీర్యాన్ని ప్రభుత్వాలు ప్రదర్శిస్తాయా లేదా అన్నదే. సలహాలకంటే వ్యవస్థల పటిష్ఠతే అసలైన జాతీయ శక్తి!



## ‘అబ్రహాం’చుట్టూ కొత్త యుద్ధం!

ఇరాన్ డీల్‌ను అబ్రహాం ఒప్పందాలతో ముడిపెడుతూ ట్రంప్ గల్ఫ్ దేశాలపై ఒత్తిడిని తీవ్రతరం చేశారు. యుద్ధం ముగింపునకు చేసుకునే ఏ ఒప్పందంలోనైనా సౌదీ అరేబియా, ఖతార్, పాకిస్థాన్, తుర్కియే, ఈజిప్ట్, జోర్డాన్ వంటి దేశాలు ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలు సాధారణీకరించే అబ్రహాం ఒప్పందాలపై సంతకాలు చేయడం “తప్పనిసరి” కావాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా సౌదీ అరేబియా, ఖతార్ “వెంటనే” సంతకాలు చేయాలని, మిగతా దేశాలు వాటిని అనుసరించాలని కోరారు. చేయని దేశాలు “చెడు ఉద్దేశాన్ని” ప్రదర్శించినట్టేనని, వాటిని ఈ ఒప్పందంలో భాగం చేయబోమని హెచ్చరించారు. 2020లో యూఏఈ, బహ్రెయిన్ తొలుత ఈ ఒప్పందాల్లో చేరగా, ఇటీవల కజఖ్‌స్థాన్ కూడా వీటిలో చేరుతున్నట్టు ప్రకటించింది. చివరకు ఇరాన్ సైతం ఈ ఒప్పందాలపై సంతకం చేయవచ్చని ట్రంప్ అభిప్రాయపడ్డారు.

అయితే ట్రంప్ ప్రతిపాదనకు బలమైన ప్రతిఘటనే ఎదురైంది. ఈ డిమాండ్‌ను పాకిస్థాన్ తోసిపుచ్చింది; దీనికి కట్టుబడాల్సిన అవసరం తమకు లేదని స్పష్టం చేసింది. పాలస్తీనా రాజ్య ఏర్పాటుకు స్పష్టమైన, మార్పులేని మార్గం ఏర్పడకుండా ఇజ్రాయెల్‌తో సంబంధాల సాధారణీకరణ సాధ్యం కాదని సౌదీ అరేబియా తన వైఖరిని పునరుద్ఘాటించింది. గత ఏడాది ఇజ్రాయెల్ వైమానిక దాడికి గురైన ఖతార్ సైతం ఈ ప్రతిపాదనను తిరస్కరించింది. గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్యల తీవ్రత నేపథ్యంలో ఈ ముస్లిం దేశాల్లో ప్రజల్లో అపనమ్మకం అధికంగా ఉండటంతో సానుకూల స్పందన వచ్చే అవకాశం తక్కువేనని విశ్లేషకులు భావిస్తున్నారు. 2020 నాటి మధ్యప్రాచ్యానికి, నేటి పరిస్థితులకు మధ్య చాలా వ్యత్యాసం ఉందని వారు అంటున్నారు. ఇస్లాం పుట్టినిల్లుగా, మక్కా--మదీనా అనే రెండు పవిత్ర క్షేత్రాలకు సంరక్షకురాలిగా ఉన్న సౌదీ అరేబియాకు ఇజ్రాయెల్‌ను గుర్తించడమనేది కేవలం దౌత్య మైలురాయికి మించిన సున్నితమైన అంశం. గాజాలో సగానికి పైగా భూభాగాన్ని, దక్షిణ లెబనాన్‌లో గణనీయ ప్రాంతాన్ని ఇజ్రాయెల్ ఆక్రమణలో ఉంచుకున్నంత కాలం సౌదీ తన వైఖరిని మార్చుకునే అవకాశం లేదని, సౌదీ కదలనంత వరకు పాకిస్థాన్, ఖతార్ వంటి ఇతర దేశాలు కూడా ముందుకు రావని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

ఈ ఒప్పందంపై ఆయా దేశాలు సంతకాలు చేసే విధంగా పశ్చిమాసియా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తదితరులు చర్చల్లో పాల్గొంటున్నారు. 2020లో అబ్రహాం ఒప్పందాలను కుదర్చడంలో కుష్నర్ కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో ఈ చర్చల్లో ఆయన ప్రమేయానికి ప్రాధాన్యత ఏర్పడింది. ఇస్లామాబాద్ వేదికగా జరగనున్న కీలక చర్చలకు వీరే నేతృత్వం వహించనున్నారు. పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ చర్చల అనంతరం ట్రంప్ నాయకత్వాన్ని, సంభాషణలపై ఆయన నిబద్ధతను ప్రశంసించగా, ఒప్పందం అమలు దశలో అన్ని విధాలా సహకరించేందుకు తాము సిద్ధమని తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగన్ పేర్కొన్నారు. మొత్తంగా జలసంధి వద్ద ఉద్రిక్తతలు, చర్చల్లో అనిశ్చితి కొనసాగుతుండటంతో పశ్చిమాసియాలో శాంతి ఇంకా ఒక ప్రశ్నార్థకంగానే మిగిలింది. రాబోయే రోజుల్లో ఇస్లామాబాద్ చర్చల ఫలితం, ఇరాన్ స్పందన, గల్ఫ్ దేశాల వైఖరి ఈ యుద్ధ ముగింపు దిశను నిర్ణయించనున్నాయి. ఒకవైపు దౌత్య ప్రయత్నాలు, మరోవైపు హార్మూజ్ వద్ద కొనసాగుతున్న సైనిక చర్యలు ఈ పెళుసైన కాల్పుల విరమణ ఎంతకాలం నిలబడుతుందనే సందేహాన్ని మరింత పెంచుతున్నాయి.

# మరి.. విపక్షాల వణుకు దేనికి!?



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ -ఎస్ఐఆర్) ప్రక్రియపై దేశంలో నెలల తరబడి సాగిన వాద ప్రతివాదాలకు సుప్రీంకోర్టు తెరదించింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఇచ్చిన తీర్పుతో, ఎన్నికల సంఘం చేపట్టిన ప్రక్రియ రాజ్యాంగ సూత్రాల పరిధిలోనే ఉందని, స్వతంత్ర పారదర్శక ఎన్నికల కోసం చేపట్టిన చర్యగానే చూడాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇది కేవలం బిహార్ కేసుకు సంబంధించిన తీర్పే అయినా, దేశవ్యాప్తంగా జరగబోయే ‘సర్’లపై ప్రభావం పడటం ఖాయం. ఈ తీర్పు ప్రాముఖ్యత చాలా పెద్దది.

తీర్పులో అత్యంత కీలకమైన అంశం.. ఓటర్ల జాబితాలో పేరు చేర్చడానికి పౌరసత్వాన్ని తనిఖీ చేసే అధికారం రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘానికి ఉందని కోర్టు తేల్చడం. ‘నకిలీ ఓటర్లను’ తొలగించే నెపంతో సంఘం పౌరసత్వ తనిఖీలు చేస్తోందన్న వాదనను ధర్మాసనం అంగీకరించలేదు. విధానపరమైన రక్షణలను ఈ ప్రక్రియలో పాటించినట్టు కూడా గుర్తించింది. అంతేకాదు, ఎస్ఐఆర్ ప్రక్రియ పౌరసత్వాన్ని నిరూపించుకునే భారాన్ని ఓటర్లపైనే నెట్టివేసిందన్న పిటిషనర్ల వాదనను కూడా న్యాయస్థానం తోసిపుచ్చింది. ఇక్కడే ఒక సహజమైన ప్రశ్న ఉదయిస్తుంది. ప్రక్రియ రాజ్యాంగబద్ధమని తేలిపోయాక, విధానపరమైన రక్షణలు పాటించారని కోర్టు అంగీకరించాక, ఇంకా విపక్షాలు ఎందుకు భయపడుతున్నాయి? తీర్పును ఒక న్యాయవాది ‘న్యాయవ్యవస్థకు చీకటి రోజు’ అని అభివర్ణించడంలోని ఆందోళన దేనికి?


దీనికి సమాధానం ‘సర్’ లక్ష్యంలోనే దాగి ఉంది. పెరుగుతున్న పట్టణీకరణ, వలసలు, ఒకే వ్యక్తి పేరు రెండు మూడుచోట్ల నమోదు కావడం (డూప్లికేషన్), కొత్త నివాసితుల రాక -ఇవన్నీ గత కొన్నేళ్లుగా ఓటర్ల జాబితాను అస్తవ్యస్తం చేశాయి. పేర్లు పదేపదే చేరడం, తొలగడం సాధారణ ప్రక్రియ ద్వారా సరిదిద్దలేని స్థాయికి చేరింది. ఇలాంటి అవకతవకలను ఏరివేయడం ద్వారా జాబితాను శుద్ధి చేయడమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశం. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా అంటే -ఒక్కో అర్హుడైన పౌరుడికి ఒక్కటే ఓటు; ఎలాంటి నకిలీ, నమోదు అవకతవకలకూ తావు లేకుండా జరిగే నిష్పక్షపాత ఎన్నిక. ఇది ప్రజాస్వామ్యానికి బలమే తప్ప బలహీనత కాదు. మరి, స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను ఎవరైనా ఎందుకు వ్యతిరేకిస్తారు? ఒక రాజకీయ పక్షం తన ఓటు బ్యాంకును అవకతవకల ఆధారంగా నిలబెట్టుకుంటోందన్న అనుమానం ఉన్నప్పుడే, జాబితా శుద్ధి ఆ పక్షానికి ఆందోళన కలిగిస్తుంది. తమకు అనుకూలంగా పనిచేస్తున్నాయని భావిస్తున్న ‘మిగులు’ పేర్లు తొలగిపోతే తమ పునాది కదులుతుందన్న భయమే ఈ ప్రతిఘటనలో ప్రతిబింబిస్తోందన్నది అధికార పక్షం వాదన. రాహుల్ గాంధీ మొదటి నుంచీ ఎస్ఐఆర్‌ను వ్యతిరేకించడాన్ని, చొరబాటుదారులు, నకిలీ ఓటర్ల పక్షాన నిలబడటంగా బీజేపీ అభివర్ణించడం వెనుక ఈ తర్కమే ఉంది. ‘ఎవరు దాచుకోవాల్సింది ఏదీ లేదో వారు తనిఖీకి భయపడరు’ అన్నదే ఇక్కడ గమనించాల్సిన అంశం.

అంతేకాదు, విపక్షాలు లేవనెత్తుతున్న భయాలను తీర్పు చాలావరకు చల్లార్చింది. ఎస్ఐఆర్ తనిఖీ అనేది ఒక వ్యక్తి పౌరసత్వంపై తుది నిర్ణయం కాదని కోర్టు స్పష్టంగా చెప్పింది. ఒకవేళ ఓటరు వద్ద పత్రాలు లేకున్నా, తనిఖీలో విఫలమైనా.. ఆ వ్యవహారాన్ని పౌరసత్వ చట్టం ప్రకారం తుది నిర్ణయం కోసం కేంద్ర అధికార యంత్రాంగానికి పంపించవచ్చని పేర్కొంది. అంటే, ఎన్నికల సంఘం ఏకపక్షంగా ఎవరి పౌరసత్వాన్నీ రద్దు చేయజాలదు. ఒక్క తనిఖీలో పేరు పడకపోతే పౌరసత్వమే పోతుందన్నది అతిశయోక్తి అని ఈ తీర్పు తేల్చింది. ఈ స్పష్టత ఉండగా ‘చీకటి రోజు’ అని ముద్ర వేయడం అతిశయోక్తి కాదా అన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది.

అయితే -ఒక సంపాదకీయం అధికార పక్షపు ప్రచారానికి ప్రతిధ్వనిగా మారకూడదు. విపక్షాల ఆందోళనల్లో రాజకీయ స్వార్థమే కాదు, నిజమైన ప్రజాస్వామిక ప్రశ్నలూ ఉన్నాయన్నది నిజాయితీగా అంగీకరించాలి. సీనియర్ జర్నలిస్ట్ రాజదీప్ సర్దేశాయ్ లేవనెత్తిన ప్రశ్న ఇంకా సమాధానం లేకుండా మిగిలే ఉంది. తొందరపాటుగా చేసిన ఎస్ఐఆర్ వల్ల జాబితా నుంచి వెలుపలికి నెట్టివేయబడిన లక్షలాదిమంది నిజమైన భారతీయ పౌరుల పరిస్థితి ఏమిటి? వారు తమ రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును, సంక్షేమ పథకాల లబ్ధిని ఒక సాంకేతిక తనిఖీ లోపం వల్ల కోల్పోతే అది ప్రజాస్వామ్యానికి తీరని నష్టమే. 10 శాతానికి పైగా పేర్లు తొలగించారన్న ఆరోపణ నిజమైతే, అందులో ఎంతమంది నిజమైన ఓటర్లు ఉన్నారన్న లెక్క కచ్చితంగా బయటకు రావాలి. అలాగే తీర్పు ఇచ్చిన సమయం కూడా ప్రశ్నార్థకమే. ఎస్ఐఆర్ ఆధారంగానే పలు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిపోయిన చాలా నెలల తర్వాత ఈ తీర్పు రావడం -‘న్యాయం ఆలస్యమైతే న్యాయం నిరాకరించినట్లే’ అన్న సూత్రాన్ని గుర్తుచేస్తుంది. ఎన్నికలు అయిపోయాక జాబితా చెల్లుబాటును సమర్థించడంవల్ల, అప్పటికే ఓటు హక్కు కోల్పోయినవారికి ఒనగూరే ఉపశమనం ఏమిటన్నది మిగిలిపోయిన ప్రశ్నే. ఈ కారణంగానే, ప్రక్రియ రాజ్యాంగబద్ధమని తేలినా, దాని అమలులో పారదర్శకత, వేగం, సమతుల్యత గురించి ప్రశ్నలు సజీవంగానే ఉన్నాయి. ఈ సందర్భంలోనే సుప్రీంకోర్టు మరో కీలక హెచ్చరిక చేసింది. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఆమోదించే పత్రాల ఎంపికలో సమతుల్యత పాటించడం అవసరమని. ఇది ఎన్నికల సంఘానికి ఒక బాధ్యతను అప్పగిస్తోంది. ఏ పత్రాలను ఆమోదించాలి, ఏవి ఆమోదించకూడదు అన్న విషయంలో సంఘం పేదలకు, గ్రామీణులకు, వలస కార్మికులకు ప్రతికూలంగా మారే నిబంధనలను విధించకుండా జాగ్రత్తపడాలి. లేకపోతే, ‘శుద్ధి’ పేరుతో అట్టడుగు వర్గాల ఓటు హక్కుకు అడ్డుకట్టపడే ప్రమాదముంది.

చివరగా, ఈ తీర్పును రెండు రకాలుగా అర్థం చేసుకోవచ్చు. ఒకటి -ఇది ఎన్నికల సంఘం చేతికి ఎదురులేని అధికారాన్ని కట్టబెట్టింది అన్న భయం. రెండోది -ఇది స్వచ్ఛమైన ఓటర్ల జాబితా దిశగా ఒక అవకాశం, దానిని పారదర్శకంగా అమలు చేయాల్సిన బాధ్యత ఇప్పుడు సంఘంపై ఉంది అన్న ఆశ. విపక్షాల వణుకు పూర్తిగా రాజకీయ స్వార్థమూ కాదు, పూర్తిగా ప్రజాస్వామిక ఆందోళనా కాదు -ఈ రెండింటి మిశ్రమం. కానీ తీర్పు తర్వాత వారికి మిగిలిన ఏకైక బలమైన ఆయుధం ‘ప్రక్రియ లోపభూయిష్టంగా అమలైంది’ అన్నదే తప్ప ‘ప్రక్రియే రాజ్యాంగ విరుద్ధం’ అన్నది కాదు. ఆ లోపాలను ఎత్తిచూపడం ద్వారా జాబితా శుద్ధిని మరింత నిష్పక్షపాతంగా మార్చగలిగితే అది దేశానికి మేలు. అలా కాకుండా కేవలం రాజకీయ నినాదంగా మిగిలిపోతే మాత్రం తనిఖీకి భయపడేదెవరు? అన్న ప్రశ్నకు ప్రజలే సమాధానం వెతుక్కుంటారు.

ప్రజాస్వామ్యానికి బలమైన పునాది స్వచ్ఛమైన ఓటర్ల జాబితా. ఆ జాబితా శుద్ధిని వ్యతిరేకించడం కాదు, దాని అమలులో ఒక్క నిజమైన పౌరుడి ఓటు హక్కు కూడా పోకుండా చూడటమే అసలైన ప్రజాస్వామిక బాధ్యత. ఇప్పుడు బంతి ఎన్నికల సంఘం కోర్టులోనే ఉంది!! ■



ఉత్సుకతను శక్తిగా మార్చుకునే కొత్త టెక్నిక్‌ను జెన్ జీ అలవాటు చేసుకుంటోంది. గొప్ప విషయం కదా! మంచో చెడో.. పనికొచ్చేదో పనికిరానిదో ఏదైనా కావొచ్చు.. కానీ కొత్త విషయాన్ని తెలుసుకోవాలనే జిజ్ఞాస ఈ-తరంలో బలంగా కనిపిస్తోంది. నిజానికి -ప్రపంచంలో ప్రతి ఆవిష్కరణకూ అదే ఆరంభ బిందువు. మనకు ఎదురయ్యే చిక్కు ప్రశ్నలను విస్మరించడం మానుకొని, వాటిని లోతుగా అన్వేషించడం మొదలు పెట్టినప్పుడే జీవితంలో అద్భుతాలు జరగడం ప్రారంభమవుతుంది. ప్రపంచంలోని గొప్ప ఆవిష్కరణలకు ఈ సూతమే మూలం.

-మహాదేవ

వింతల్లో వింతలు

## ఫ్రెష్ ఫీట్ జ్యూస్!



వేలంవెర్రికి పరాకాష్టలా ఉంది కదా ఈ చిత్రం. కానీ, ఇది నిజమే. “ఫీట్ జ్యూస్” అనేది కాలిఫోర్నియాలోని శాన్ జోస్‌లో జరిగిన పార్కన్ 2026 అనే యానిమే కన్వెన్షన్ వెలుపల, అనధికారిక ఓపెన్-ఎయిర్ ఈవెంట్‌లో చోటుచేసుకున్న వింతైన వివాదాస్పదమైన ఇంటర్నెట్ ట్రెండ్. కొందరు కాస్‌ప్లేయర్స్ (రకరకాల పాత్రల దుస్తులు ధరించిన మోడల్స్) ప్లాస్టిక్ కూలర్‌లలో ఎర్రటి జ్యూస్ పోసి, అందులో తమ నిజమైన పాదాలను ముంచి ఒక్కో కప్పును 10 నుంచి 15 డాలర్లకు విక్రయించారు. ఆశ్చర్యకరంగా, జ్యూస్‌ను కొనడానికి అక్కడ భారీగా జనాలు క్యూ లైన్లలో నిలబడ్డారు. మరీ చిత్రమేంటంటే గంటలోనే జ్యూస్ మొత్తం అమ్ముడు పోయింది.

# కళ్లన్నీ కుర్రాడి పైనే..

## వైభవ్‌ను ఆపితేనే టైటాన్స్‌కు ఛాన్స్

## రాజస్థాన్‌తో ఐపీఎల్-19 క్వాలిఫయర్-2 నేడు

ఐపీఎల్-19 ఫైనల్లో ఆర్సీబీని ఢీకొట్టే జట్టేదో నేడు తేలిపోనుంది. క్వాలిఫయర్-2లో గుజరాత్ టైటాన్స్‌తో రాజస్థాన్ రాయల్స్ తలపడనుంది. రెండూ బలమైన జట్లే. కానీ లీగ్ దశలో స్థిరమైన ప్రదర్శన చేసినా, క్వాలిఫయర్-1లో చిత్తు కావడం టైటాన్స్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసింది. అయినా ఆ జట్టును తక్కువ అంచనా వేయలేం. మరోవైపు కష్టంగా ప్లేఆఫ్స్‌లోకి వచ్చినప్పటికీ ఎలిమినేటర్‌లో అదిరే విజయంతో రాజస్థాన్ జోరు మీదుంది. ఆ జట్టు విధ్వంసక ఓపెనర్ వైభవ్ సూర్యవంశీపైనే అందరి కళ్లూ ఉన్నాయి. టైటాన్స్ బౌలర్లు అతణ్ని ఆపగలరా లేదా అన్నదానిపైనే ఫలితం ఆధారపడి ఉంది.ఐపీఎల్ 2026లో ఆసక్తికర పోరుకు వేళైంది. శుక్రవారం జరిగే క్వాలిఫయర్-2లో రాజస్థాన్ రాయల్స్‌ను గుజరాత్ టైటాన్స్ ఢీకొంటుంది. తొలి రెండు ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు ఏకపక్షమైన నేపథ్యంలో ఈ పోరు ఎలా సాగుతుందో చూడాలి. అందరి దృష్టి మాత్రం 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీపైనే. విధ్వంసక బ్యాటింగ్‌తో ప్రకంపనలు సృష్టిస్తోన్న ఈ బాలుడు ఎలా ఆడతాడన్నది ఆసక్తికరం. బ్యాటింగ్‌కు బాగా అనుకూలిస్తుందని భావిస్తున్న పిచ్‌పై వైభవ్‌పై భారీ అంచనాలే ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచే జట్టు.. ఆదివారం జరిగే ఫైనల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఢీకొంటుంది.

**రాయల్స్ జోరు కొనసాగేనా..?**

టోర్నీని ఘనంగా ఆరంభించి మధ్యలో తడబడ్డ రాజస్థాన్.. గత మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచి జోరు మీదుంది. ముఖ్యంగా ఎలిమినేటర్‌లో బలమైన సన్‌రైజర్స్‌ను మట్టికరిపించడం ఆ జట్టు ఆత్మవిశ్వాసాన్ని అమాంతం పెంచేదే. రాయల్స్ అతి పెద్ద బలం నిస్సందేహంగా వైభవే. భీకర ఫామ్‌లో ఉన్న ఈ కుర్రాడు ఎలాంటి బౌలింగ్ దళాన్నైనా హడలెత్తిస్తున్నాడు. గత మ్యాచ్‌లో సన్‌రైజర్స్‌పై కేవలం 29 బంతుల్లో 12 సిక్స్‌లతో 97 పరుగులు చేసి దాదాపు ఒంటి చేత్తో తన జట్టును గెలిపించాడు. బలమైన బౌలింగ్ విభాగం ఉన్నప్పటికీ వైభవ్‌ను నియంత్రించడం టైటాన్స్‌కు పెద్ద సవాలే. వైభవ్ ఇప్పటివరకు 15 మ్యాచ్‌ల్లో 45.33 సగటు, 242.85 స్ట్రైక్‌రేట్‌తో 680 పరుగులు చేశాడు. అతడు నిలబడ్డాడంటే రాయల్స్‌కు తిరుగుండదు. యశస్వి జైస్వాల్ (426), జురెల్ (508) కూడా రాణిస్తున్నారు. ఈ ముగ్గురితో రాయల్స్ టాప్ ఆర్డర్ బలంగా కనిపిస్తోంది. ఫెరీరా (279), రియాన్ పరాగ్ (298) కూడా లయలోనే ఉన్నారు. ఇక బంతితో ఆర్చర్ అదిరే ఫామ్ రాజస్థాన్‌లో ధీమాను పెంచుతోంది. ఇప్పటివరకు అతడు 9.17 ఎకానమీతో 24 వికెట్లు పడగొట్టి రాయల్స్ అత్యుత్తమ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ముఖ్యంగా చివరి లీగ్ మ్యాచ్, ఎలిమినేటర్‌లో అద్భుత బౌలింగ్‌తో రాజస్థాన్ విజయాల్లో కీలక పాత్ర పోషించి జోరు మీదున్నాడు. పేసర్లు బర్గర్ (13 వికెట్లు), బ్రిజేశ్ శర్మ (13).. స్పిన్నర్ యశ్‌రాజ్ పుంజా (9) ఆర్చర్‌కు మద్దతిస్తున్నారు. అయితే బ్యాటింగ్‌లో వైభవ్‌పై, బౌలింగ్‌లో ఆర్చర్‌పై అతిగా ఆధారపడడం రాజస్థాన్‌కు ఎలాంటి ఫలితాన్నిస్తుందో చూడాలి.

**గుజరాత్ పుంజుకుంటుందా?**

లీగ్ దశలో నిలకడైన ఆటతో టాప్-2లో నిలిచింది గుజరాత్ టైటాన్స్. చాలా ముందే



ప్లేఆఫ్స్‌లో స్థానాన్ని ఖరారు చేసుకుంది. కానీ క్వాలిఫయర్-1లో పేలవ ప్రదర్శనతో ఆర్సీబీ చేతిలో చిత్తు కావడం ఆ జట్టుకు పెద్ద షాకే. బంతితో, బ్యాటుతో తేలిపోయిన ఆ జట్టు 92 పరుగుల తేడాతో ఓడిపోయింది. అయినా టైటాన్స్ బలమైన జట్టే. రాజస్థాన్‌తో పోలిస్తే సమతూకంగా ఉంది. బ్యాటింగ్‌లో టాప్ ఆర్డర్ ఆ జట్టుకు పెద్ద బలం. సాయి సుదర్శన్ (652), శుభ్‌మన్ గిల్ (618), బట్లర్ (498) ఈ టోర్నీలో పరుగుల వరద పారించారు. జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించారు. కానీ వీళ్లపై టైటాన్స్ అతిగా ఆధారపడుతోంది. ఈ త్రయం వైఫల్యం క్వాలిఫయర్-1లో టైటాన్స్‌ను దెబ్బతీసింది. ఈ కీలక సమరంలో వాళ్లు చెలరేగడం ఆ జట్టుకు చాలా ముఖ్యం. లేకపోతే మంచి స్కోరు సాధించడం కష్టమే. ఎందుకంటే లోతైన బ్యాటింగ్ లైనప్ ఆ జట్టుకు లేదు. మిడిల్ ఆర్డర్ బలహీనంగా ఉంది. మొత్తంగా చూస్తే బౌలింగే టైటాన్స్ ప్రధాన బలం అనడంలో సందేహం లేదు. గత మ్యాచ్‌లో విఫలమైనప్పటికీ ఆ జట్టు బౌలింగ్‌లో ఎంతో నాణ్యత ఉంది. రబాడ 26 వికెట్లతో ఈ లీగ్‌లో అత్యుత్తమ బౌలర్ల జాబితాలో అగ్రస్థానంలో (భువనేశ్వర్‌తో కలిసి) ఉన్నాడు. మరో పేసర్ సిరాజ్ (17 వికెట్లు)తో కలిసి కొత్త బంతితో నిలకడగా వికెట్లు తీస్తున్నాడు. ప్రసిద్ధ్ కృష్ణ కూడా 15 వికెట్లు పడగొట్టాడు. ఆల్‌రౌండర్ హోల్డర్ (7.63 ఎకానమీతో 15 వికెట్లు) కూడా రాణిస్తుండడం గుజరాత్‌కు సానుకూలాంశం. మరోవైపు రషీద్ ఖాన్ (19 వికెట్లు) మధ్య ఓవర్లలో ప్రత్యర్థులను కట్టడి చేస్తున్నాడు. అయితే టైటాన్స్ బౌలింగ్‌లో ఎంత పదునున్నా.. వైభవ్‌ను నియంత్రిండానికి ఆ జట్టు బౌలర్లు ఎలాంటి వ్యూహాలతో వస్తారో చూడాలి.

**పిచ్.. వాతావరణం**

ముల్లాన్‌పుర్‌లో భారీ స్కోర్లు నమోదవుతున్నాయి. ఈ సీజన్‌లో ఇక్కడ 220, 223 లక్ష్యాలను జట్లు అలవోకగా ఛేదించాయి. ఈసారి కూడా పిచ్ భిన్నంగా ఏమీ ఉండకపోవచ్చు. ఐపీఎల్‌లో ఇక్కడ ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ రాజస్థాన్ నెగ్గింది. టైటాన్స్ ఒకటి గెలిచి, రెండు ఓడింది. మధ్యాహ్నం వర్షం కురిసే అవకాశముంది. కానీ దాని వల్ల ఆటపై ఎలాంటి ప్రభావం ఉండదు.

# నార్వే చెస్ టోర్నీ.. కార్ల్‌సన్‌కు ప్రజ్ఞ షాక్

## గుకేశ్‌కు వరుసగా రెండో ఓటమి

## దివ్య హ్యాట్రిక్ విజయాలు




ఓస్లో: నార్వే చెస్ టోర్నీలో భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద సంచలన విజయం నమోదు చేశాడు. ఓపెన్ విభాగం మూడో రౌండ్లో ప్రపంచ నంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే)కు అతను షాకిచ్చాడు. ఇటీవలే సూపర్‌బెట్ చెస్ క్లాసిక్ టైటిల్ గెలిచిన ప్రజ్ఞానంద.. ఇక్కడా ఫామ్ కొనసాగిస్తున్నాడు. ఉత్కంఠగా సాగిన పోరులో ఆఖరికి ప్రజ్ఞదే పైచేయి అయింది. నార్వే చెస్ టోర్నీలో కార్ల్‌సన్‌పై గెలవడం ప్రజ్ఞకు ఇది రెండోసారి. 2024లోనూ అతడు కార్ల్‌సన్‌ను కంగుతినిపించాడు. ప్రపంచ నంబర్‌వన్ కార్ల్‌సన్ ప్రస్తుత టోర్నీ పాయింట్ల పట్టికలో అట్టడుగున కొనసాగుతుండడం గమనార్హం. మరోవైపు ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ వరుసగా రెండో పరాజయం చవిచూశాడు. తొలి రెండు గేమ్‌ల్లో గెలిచి ఊపు మీదున్న అలీరెజా ఫిరౌజా (ఫ్రాన్స్)తో మొదట డ్రా చేసుకున్నప్పటికీ.. ఆర్మగెడాన్‌లో ఓడిపోయాడు. పట్టికలో ఫిరౌజా (7.5 పాయింట్లు) అగ్రస్థానంలో, ప్రజ్ఞానంద (4.5) రెండో స్థానంలో ఉన్నారు. వెస్లీ సో (4, అమెరికా), గుకేశ్ (3.5), విన్సెంట్ కీమర్ (3, జర్మనీ) కార్ల్‌సన్ (1.5) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. మహిళల విభాగంలో ప్రపంచకప్ విజేత దివ్య దేశ్‌ముఖ్ వరుసగా మూడో గేమ్‌లో విజయం సాధించింది. టోర్నమెంట్ టాప్ ప్లేయర్ బిబిసారా అసబాయెవా (కజకిస్థాన్)ను ఆమె ఆర్మగెడాన్‌లో ఓడించింది. కోనేరు హంపి.. ఆర్మగెడాన్‌లో అనా ముజిచుక్ (ఉక్రెయిన్)కు తలొంచింది. బిబిసారా (5.5), దివ్య (4.5) తొలి రెండు స్థానాల్లో కొనసాగుతుండగా.. హంపి (2) అట్టడుగున ఉంది.




# ఒక్క లుక్‌తోనే అలజడి..తెల్లచీరలో వైష్ణవి గ్లామర్ వైరల్

'బేబీ' సినిమాతో ఓవర్ నైట్ స్టార్ గా మారిన మన తెలుగమ్మాయి వైష్ణవి చైతన్య, ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. మల్లెపూవు లాంటి తెల్లటి చీరలో వైష్ణవి దేవకన్యలా కనిపిస్తోంది. కేవలం హార్ట్ ఎమోజీలతో ఆమె పెట్టిన క్యాప్షన్ ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది. ఈ ట్రెడిషనల్ లుక్‌లో వైష్ణవి అందం చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు.

**దేవకన్యలా మార్చేసిన ఆ డిజైన్:**

వైష్ణవి కట్టుకున్న ఈ అందమైన వైట్ కలర్ కాస్ట్యూమ్‌ను 'అనూష రెడ్డి కోట్యూర్' ప్రత్యేకంగా డిజైన్ చేశారు. దానికి తగ్గట్టుగా 'ది జ్యువెలరీ గ్యాలరీ' అందించిన చోకర్ నెక్లెస్, గాజులు ఆమెకు మరింత రాయల్ లుక్‌ను తీసకువచ్చాయి. ఇక సెలబ్రిటీ స్టైలిస్టు సంధ్య, షెఫాలి, పల్లవి కలిసి వైష్ణవిని ఎంతో పద్ధతిగా, అందంగా ముస్తాబు చేశారు. ఫోటోగ్రాఫర్ సుజనా తన కెమెరాతో ఈ అందాన్ని అద్భుతంగా బంధించారు.

**షార్ట్ ఫిలిమ్స్ నుండి స్టార్ హీరోయిన్ వరకు:**

యూట్యూబ్‌లో 'సాఫ్ట్‌వేర్ డెవలపర్' వంటి షార్ట్ ఫిలిమ్స్‌తో కెరీర్ స్టార్ట్ చేసిన వైష్ణవి, ఆ తర్వాత 'అల వైకుంఠపురములో' వంటి పెద్ద సినిమాల్లో చిన్న క్యారెక్టర్స్ చేసింది. కానీ, 'బేబీ' సినిమా ఆమె తలరాతను మార్చేసింది. ఇక గతేడాది సిద్ధు జొన్నలగడ్డతో కలిసి 'జాక్' సినిమాలో నటించి అలరించిన ఈ ముద్దుగుమ్మ, ఇప్పుడు టాలీవుడ్‌లో బిజీ హీరోయిన్లలో ఒకరిగా మారిపోయింది.

**'ఎపిక్' సినిమాతో రాబోతున్న కడలి:**

ప్రస్తుతం ఆనంద్ దేవరకొండతో కలిసి వైష్ణవి నటిస్తున్న రొమాంటిక్ డ్రామా 'ఎపిక్'. ఆదిత్య హాసన్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా సమ్మర్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఇక ఇటీవల విడుదలైన టీజర్ ప్రేక్షకుల్లో మంచి అంచనాలను పెంచింది. ఇక ఈ సినిమాలో వైష్ణవి 'కడలి' అనే ఒక బోల్డ్ అండ్ ఇండిపెండెంట్ అమ్మాయి పాత్రలో నటిస్తోంది.

**సొంత నిర్ణయాలు తీసుకునే అమ్మాయి కథ:**

'కడలి' క్యారెక్టర్ గురించి వైష్ణవి మాట్లాడుతూ.. కథ వినగానే తనకు బాగా నచ్చేసిందని చెప్పింది. ఇక తన ఎమోషన్స్ ఏంటో, తన నిర్ణయాలు ఏంటో స్పష్టత ఉన్న ఒక ప్రాక్టికల్ అమ్మాయి పాత్ర ఇదని, ఈ తరం అమ్మాయిలందరికీ ఈ క్యారెక్టర్ బాగా కనెక్ట్ అవుతుందని నమ్మకం వ్యక్తం చేసింది. ఇక షూటింగ్ అంతా ఒక ఫ్రెండ్లీ వాతావరణంలో జరిగిందని ఆమె చెప్పుకొచ్చింది.గ్లామర్ రోల్స్ మాత్రమే కాదు, నటనకు ప్రాధాన్యమున్న పాత్రలు చేస్తూ వైష్ణవి చైతన్య దూసుకుపోతోంది. ఇక అటు వైట్ శారీ ఫోటోలతో కుర్రకారు మనసులు దోచుకుంటూనే, ఇటు 'ఎపిక్' సినిమాతో థియేటర్లలో అలరించడానికి సిద్ధమవుతోంది. మన తెలుగు అమ్మాయి ఇలాంటి మరిన్ని విజయాలు అందుకోవాలని ఆశిద్దాం.



PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com